నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 3. జూన్ 2024 16 పేజీలు






- జాతీయ జెండాలను ఆవిష్కరించిన కలెక్టర్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు
- అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులు
- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం
- అంబురాన్నంటిన దశాబ్ధి ఉత్సవాలు

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ దశాబ్ధి సంబురాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ వసంతంలోకి రాష్ట్రం అడుగిడిన నేపథ్యంలో దశాబ్ధి ఉత్సవాలు సంబురంగా జరుపుకున్నారు. కలెక్టర్‌లు, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమరవీరుల త్యాగాలు మరువద్దని, అందరికి ఆదర్శం కావాలన్నారు. ఎందరో విద్యార్థులు, యువకుల బలిదానాలతో తెలంగాణను సాధించుకున్నామని, ఎట్టకేలకు అనుకున్న కళ సాకారం చేసుకున్నామని గుర్తు చేశారు. కలెక్టర్ కార్యాలయాల్లో కలెక్టర్లు, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్స్, గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



16 లో..

- భువనగిరి ఊర చెరువు భారీ ఆక్రమణ
- రియలేస్టేట్ పాలు అవుతున్న శిఖం భూములు
- నోటీసుల జారీతోనే చేతులు దులుపుకుంటున్న ఇరిగేషన్ శాఖ
- నోరు మెదపని అధికార యంత్రాంగం
- ఆక్రమణలు జరిగాయని తేల్చిన అధికారులు
- ఆగని రియలేస్టేట్ వ్యాపారుల ఆగడాలు

2 లో..

# తప్పిన కొద్ది చెరువుల ఆక్రమణలు



**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ చెరువు శిఖంలపై కన్నేసిన రియలేస్టేట్ వ్యాపారుల వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరి నడిబొడ్డున గల ఊరచెరువు భారీ ఎత్తున ఆక్రమణకు గురి కావడమే కాకుండా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు దర్జాగా అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్నారు. ఏకంగా సదరు వెంచర్లలో రోడ్ల నిర్మాణాలతో పాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవడంతో పాటు సైడ్‌డ్రైన్ నిర్మాణాలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. రాజధానికి సమీపంలో, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న భువనగిరి ఊరచెరువుపై రాజకీయ పలుకుబడి కలిగిన ఒక రియలేస్టేట్ వ్యాపారి శిఖం భూములపై కన్నేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

ప్రభుత్వ ప్రకటనతో కార్డుదారులలో హర్షం

# ప్రజా పంపిణీలో పెరగనున్న నిత్యావసర సరకులు



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** రేషన్ షాపులకు మళ్లీ పూర్వవైభవం సంతరించుకోనుందా...! రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో అదే నిజమనిపిస్తోంది. దీంతో రేషన్ కార్డుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మహస్తం పథకం కింద ఎనిమిది రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీంతో కార్డుదారులకు ప్రయోజన చేకేరనుండగా డీలర్లు అమలులకు ఉపాధి దొరకనున్నది. పదేళ్ల క్రితం 8 రకాల సరుకులు ఇవ్వగా ఒక్కొక్క సరుకును గత ప్రభుత్వం కొత పెడుతుండడంతో నిరుపేద కుటుంబాలపై తీవ్ర భారం పడింది. ఆరిద్రరేఖకు దిగువన ఉన్నవారికి ప్రభుత్వ పరంగా చౌక ధరల దుకాణం ద్వారా సరుకులు ఇవ్వాలని లక్ష్యంతో 1975-1980 సంవత్సరంలో రేషన్ ద్వారా నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 195 కే 8 రకాల సరుకులు పంపిణీ చేసింది. 2014 సంవత్సరం వరకు ఒడిదుడుకుల మధ్య ఇదే విధానం సాగగా ప్రస్తుతం పరిస్థితి దోలయమానంలో పడింది. గతంలో ప్రతి కార్డుదారునికి బియ్యం, అరకిలో చొప్పున చక్కెర, కిలో కందిపప్పు, రెండు కిలోల గోధుమలు, గొధుమపిండి, పసుపు, ఉప్పు, కారం ఇచ్చేవారు.

2వ పేజీలో...

# ప్రజా పంపిణీలో పెరగనున్న నిత్యావసర సరకులు

మొదటి పేజీ తరువాయి

గత తొమ్మిది సంత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం వీటిని రద్దుచేసి కేవలం బియ్యం మాత్రమే తీయడం జరిగింది. ఐదు నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని ఉద్దేశంతో ఉంది. దీనిలో భాగంగా సన్న బియ్యంతో పాటే అందజేయాలని ప్రభుత్వ యోచన చేసింది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రయోజనసనం రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు నిత్యావసర సరకులు సైతం అందించాలని ప్రభుత్వం యోచిస్తుండటంతో నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పెరుగుతున్న ధరలతో పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగిన నేపథ్యంలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పంపిణీ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని భావిస్తోంది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శితో పాటు పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు బియ్యం, మరో తొమ్మిది రకాల సరుకుల పంపిణీ అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. దీనిపై సీఎం నివేదిక కోరినట్లు సమాచారం. ఈ అంశం కార్యరూపం దాలిస్తే జిల్లాలోని పేదలకు బియ్యంతో పాటు నిత్యావసర సరకులు అందే అవకాశం ఏర్పడనుంది. జిల్లాలో 997 రేషన్ దుకాణాలుండగా 466061 లక్షల కార్డులు ఉన్నాయి. అందులో ఆహార భద్రత కార్డులు 435880, అంత్యోదయ కార్డులు 30118, అన్నపూర్ణ కార్డులు 63 గలవు. ప్రతి నెల రేషన్ దుకాణాల ద్వారా 6785 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు.

### తెరపైకి అమ్మహస్తం

రేషన్ దుకాణాల ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర సరకులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. రూపాయికి కిలో చొప్పున బియ్యం అందజేస్తుండగా పప్పు, నూనె, చింతపండు, కారంపొడి, పసుపు, ఉల్లిగడ్డ, పంచదార వంటి సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. తెలంగాణ ఆవిర్భావానికి ముందు కాంగ్రెస్ హయాంలో 2012లో ఉగాది సందర్భంగా అమ్మహస్తం పేరిట నిత్యావసర సరుకుల పంపిణీని ప్రారంభించారు. ఆ సమయంలో తక్కువ ధరకు బియ్యంతో పాటు కిలో చొప్పున ఉల్లిగడ్డ, వంట నూనె, కారంపొడి, ఉప్పు, కందిపప్పు, చింతపండు, పంచదార, పసుపు ప్యాకెట్ల ద్వార పంపిణీ చేశారు. అలా పంపిణీ చేసిన సరకులు పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపోయేవి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమ్మహస్తం పథకాన్ని రద్దు చేశారు. అప్పటి నుంచి కేవలం రూపాయికి కిలో బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. దీంతో నిత్యావసరాలను బయటి మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వస్తుండటంతో పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోంది.

తగ్గనున్న ఆర్థిక భారం రాష్ట్రంలో ఐదు నెలల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మాదిరిగా తిరిగి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని భావిస్తోంది. దీంతో నిరుపేదలపై ఆర్థిక భారం పడకుండా ఉంటుందని ఆలోచిస్తున్న ప్రభుత్వం అమ్మహస్తం పథకం పను:ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. గతంలో బియ్యంతో పాటు గోధుమలు కూడా పంపిఫీ చేసేవారు. నిత్యావసరాలతో పాటు ఇంకా ఏమైనా సరుకులు పంపిణీ చేయవచ్చా? అన్న కోణంలోనూ ప్రభుత్వం ఆలోచిస్తోంది. మార్కెట్‌లో నిత్యావసర సరకులు ధరలు మండిపోతుండటంతో పేద కుటుంబాలపై ప్రతి నెలా రూ. 1000 నుంచి రూ. 2000 వరకు ఆర్థిక భారం పడుతోంది. ఈ భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినుట్లు తెలుస్తోంది.

### డీలర్లుకు ఉపాధి...

వాస్తవానికి నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్న క్రమంలో రేషన్ దుకాణాలలో అవసరం ఉన్న సరుకులు అందుబాటులో ఉంచాల్సి ఉండగా తల అనుగుణంగా చర్యలు కరవయ్యాయి. 1984 సంవత్సరంలో నిర్ణయించిన కమిషన్‌నే గత అక్టోబర్ నెల వరకు కొనసాగింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం క్వింటాల్ బియ్యానికి రూ. 70 పెసలు ఇచ్చే కమిషన్‌ను రూ. 1.40 చేసింది. ఇంకా ఖాళీ సంచుల ద్వాఆర సుమారు 3000 వరకు వస్తుంది. ఈ కాళీ సంచులను గతంలో ప్రభుత్వమే రూ. 21 కొనుగోలు చేసేదని ప్రస్తుత ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో బయల వ్యాపారులకు రూ. 15కు విక్రయించాల్సి వస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో మళ్లీ పాత రోజులు వచ్చాయని ఉపాధి మెరుగ్గా ఉంటుందని డీలర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తవ్విన కిద్ది చెరువుల ఆక్రమణలు

మొదటి పేజీ తరువాయి



కోట్లాది రూపాయల విలువ చేసే చెరువు శిఖం భూములు రియలేస్టేట్ వ్యాపారుల చేతిలో కబ్జాకు గురైనట్లు ఏకంగా ఇరిగేషన్ శాఖ అధికారులు తేల్చిన సంబంధిత అధికారులు చర్యలకు ఉపక్రమణం కాకపోతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే పరిస్థితి భువనగిరి మండలంలో వడాయిగూడెం ఊరచెరువు భారీ ఎత్తున ఆక్రమణకు గురి కావడంతో పాటు కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు అనధికారిక వెంచర్ల నిర్వహణకు పచ్చ జెండా ఊపారు. ఇదే పరిస్థితి యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, మోటకొండూర్, బీబీ నగర్, రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, మండలాల పరిధిలో గల చెరువు కుంటలు భారీ స్థాయిలో ఆక్రమణలకు గురవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. గుండాల మండలంలోని బండకొత్తపల్లి, పెద్దపడిశాల గ్రామంలో భారీఎత్తున చెరువులు ఆక్రమణకు గురికావడంతో నీటి సామర్థ్యాలు తగ్గిపోయి చిన్ననీటివనరుల ఆనవాళ్ళు కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఇదే పరిస్థితి వెల్మజాల గ్రామంలో చోటుచేసుకుంది. చెరువుశిఖం భూములను ఆక్రమణ చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించుకుండా కొరడా జులిపించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల భారీ అనుమానాలు తావిస్తున్నాయి. ఏకంగా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు చెరువు శిఖం భూములను అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ సమీపంలో గల కొన్ని పట్టా భూములను కొనుగోలు చేసి చెరువు శిఖం భూములను పట్టాల మార్పిడి చేస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. జిల్లా కేంద్రంలోనే కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు రియలేస్టేట్ వ్యాపారులకు ధారాదత్తం అవుతున్న వాటి పరిరక్షణకు చొరవ చూపాల్సిన అధికార యంత్రాంగం సైతం దాటవేసే ధోరణే అవలంభిస్తుంది. ప్రభుత్వం ఒక వైపు కోట్లాది రూపాయలు వెచ్చించి భూగర్భజలాలను పెంచాలనే బృహత్కర లక్ష్యంతో అనేక సంక్షేమాభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుంటే దశాబ్ధాల తరబడి నుంచి గొలుసుకట్టు చెరువులు ఏర్పడ్డ కుంటలు, చెరువులు ఆక్రమణకు గురై ఆనవాళ్ళు కోల్పోయే ప్రమాధం దాపురించిన వాటికి హద్దురాళ్ళను నాటుకోవడంతో పాటు ఎఫ్‌టేలను గుర్తించాల్సి ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేల్కొని రియలేస్టేట్ వ్యాపారుల చేతిలోకి అక్రమంగా దారిమళ్ళిన చెరువు, కుంట శిఖం భూములపై దృష్టి సారించకపోతే మరింత ప్రమాదాలు దాపురించే అవకాశాలు లేకపోలేదు. ఆక్రమణకు గురైన చెరువు శిఖం భూములను రియలేస్టేట్ వ్యాపారుల నుంచి ఏ మేరకు స్వాధీనం చేసుకుని హద్దురాళ్ల నిర్మాణ కార్యక్రమానికి ముందుకు వెళ్తారో వేచిచూడాల్సిందే. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1011 చెరువులు ఉండగా వాటి కింద 55,154 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందాల్సి ఉంది.







# రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలి

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**మఠంపల్లి జూన్ 2 ప్రభాతవార్త :** రైతులకు విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు అమ్మతే కఠిన చర్యలు తీసుకుంటామని అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తహసిల్దార్ మంగ రాదోడ్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యాప్తంగా ఉన్న విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ వస్తున్న సందర్భంగా రైతులకు కావలసిన విత్తనాలు ప్రతి డీలర్ అందుబాటులో ఉంచాలని, విత్తనాలు కొరత లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని వారనా న్నరు. డీలర్లు ప్రభుత ్వం సూచించిన డీలర్లు విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు అమి మ్మతే వారిపైకఠిన చ ర ్యలు ఉంటాయని ఆన్నారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అదికారి భవన్, శ్రావ్య, ఆర్ఐ గిరిప్రసాద్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.



# వాస్తు కార్యాలయం ప్రారంభం



**నేరేడుచర్ల జూన్ 2 ప్రభాతవార్త**

నేరేడుచర్లలో మున్సిపల్ కారా ్యలయం ఎదురుగా హృదా బిల్డ్ర్ సివిల్ ఇంజనీరింగ్ ప్లానింగ్ వాస్తు కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయంలో టిఎస్ బిపాస్ ప్లాన్, ఎల్ ఆర్ ఎస్ ప్లాన్, వెలివేషన్ ఎస్టిమేట్ సర్వేయింగ్, ఫ్లాట్స్ లే అవుట్, నిర్మాణం, సూపర్ విజన్, ముగ్గులు, బ్లూ ప్రింట్ తదితర సేవలు అందిస్తారని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవరతణ దినోత్సవ వేడుకలు



**మఠంపల్లి జూన్ 2 ప్రభాతవార్త**

మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర ్యంలో మండలకేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ప్రధాన రహదారి వద్ద జెండా ఎగురవేసి అనంతరం తెలంగాణ తల్లి కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అ నంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ కృషి మరువలేదని తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని వార

న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ ్య, ఎంపిటిసి సైదమ్మ, రామచంద్రయ్య, కొమ్ము సైదులు, నాగరాజు, నరేష్, కోటా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం





*హాలియా, ప్రభాతవార్త, జూన్ 2:*

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీ, అనుముల మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ జయశ్రీ, మున్సిపాలిటీ కార్యాలయం ముందు మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. సతీష్‌రెడ్డిలతో పాటు మండలంలోని అయా గ్రామాల్లో జాతీయ జెండాలను అవిష్కరించారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో:** అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డిజాతీయ జెండాను అవిష్కరించి అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణ గౌడ్, మాలియా మున్సిపాలిటీ కౌన్సిలర్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పిల్లి అంజనేయులు,కుందూరు రాజేందర్‌ెండ్డి నకిరేకంటి సైదులు, తక్కళ్లపల్లి సైదులు, ప్రసాద్‌నాయక్, మజార్ మొయినుద్దీన్, పాండునాయక్ జూపల్లి శ్రీనివాస్, నెర్మటి వెంకట్‌రెడ్డి, గడ్డం రమ ణయ్య, పోషం శ్రీనివాస్‌గౌడ్, చెరుకుపల్లి ముత్యాలు, శ్రీనివాసులు, మల్లారెడ్డి, యడవల్లి రంజిత్, కొంగరి రమణయ్య, కరుణాకర్‌రెడ్డి, నాగేంద్ర నాయక్, సతీష్, కృష్ణమూర్తి,లింగాల ప్రభాకర్, విఘ్నేష్, గోవిందు, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

**బీఅర్‌ఎస్ పార్టీ అధ్వర్యంలో:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బీఅర్‌ఎస్ పార్టీ అధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంక టేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డిల అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహా లకు పూలమాలలు వేసి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్ర వెంకట్‌రెడ్డి, దొరేపల్లి వెంకన్న, పిడిగం నాగయ్య, సురభి రాంబాబు, శ్రీను, రమేష్, చాలప సైదులు, జానకిరాములు, ఈదయ్య, సైదాచారి, అవుల సైదులు రామ లింగం, లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యంరెడ్డి, కృష్ణ, గడ్డం రమణ, కృష్ణ, సోము, సైదులు, హుస్సేన్, చిన్న సైదులు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీగా బడుగు లక్ష్మయ్య

*చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అన్ని స్థాయిల్లో పోటీ చేసి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనిలకుఌ పనిచేయాలని టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కబ్బని నర్సింహులు అన్నారు. టిడిపి మండల కార్యాలయంలో ఆదివారం తెలంగాణ ఆవిరాభ్వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు బడుగు లక్ష్మయ్యను నియోజకవర్గ ఇంచార్జీగా నియమిస్తూ ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఈ ప్రాంతంలోని భూదాన్‌పోచంపల్లిలో భూదానోద్యమ నేత వెదిరె రామచంద్రారెడ్డి, వినోబావే విగ్రహాలను పోచంపల్లిలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించి పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేశాడన్నారు. గత ప్రభుత్వంలో కేసిఆర్ రాచకొండ ప్రాంతాన్ని ఫిలిం సిటీగా, స్పోర్ట్స్ సిటీగా ఇలా అనేక పేర్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి గాలికి వదిలేశాడన్నారు. ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా టిడిపి నిరంతరం ఉద్యమించి పూర్వ వైభవం సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, రామ్‌కోటి నాయుడు, ఎండి.షరీఫ్, పార్వతమ్మ, వెంకన్న, కృష్ణయ్య, వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, మారగోని అశోక్‌చ, పాశం రఘుపతి, గోవివందాచారి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్య, తడక కోటేశ్వర్, గుర్రం నర్సింహా, నూనె వెంకటేశం, సిలివేరు రాజు, బోదుల గణేష్, కృష్ణయ్య, శ్రీను, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, నూనె లింగస్వామి తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త*



కతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప_ంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఎంపిటిసిలు పంజ్నాల రామాంజనేయులు, గోళి నరేందర్‌రెడ్డి, రఘు, మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, పంజాల పెంటయ్య, వెంకటేశం తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవం

*నాగార్జునసాగర్, ప్రభాతవార్త, జూన్ 2:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని మున్సిపాలిటీ కమీషనర్ దండు శ్రీనివాస్‌తో కలిసి చైర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ జెండాను అవిష్కరించారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అవిర్భావ దిన్సోవ శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జునసాగర్‌లో పలు ప్రభుత్వకార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ బిన్న, ఎన్ఎస్‌పీ కార్యాలయంలో ఎస్ఈ నాగేశ్వర్‌రావులు జెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ అదాసు నాగరాణి, కౌన్సిలర్లు తిరుమలకొండ మోహన్‌రావు, ఈర్ల రామకృష్ణన, రమేష్‌జీ, మంగ్తానాయకర్, నిమ్మల ఇంద్రగౌడ్,కాంగ్రెస్ నాయకులు అదాసు విక్రమ్, మోహన్‌నాయక్, మున్సిపల్ వార్డు అధికారులు, మెప్మా, అర్‌పీలు మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## చనిపోయిన నెమలిని అధికారులకు అప్పగింత

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 2 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలో మృతి చెందిన జాతీయ పక్షి నెమలి పాలకుర్ల యాదయ్యకు కొత_గూడెంలో లభించగా ఆదివారం మండల పశువైద్య అధికారి చేత పోస్టుమార్టం నిర్వహించి దాహణ సంస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ శంకర్ నాయక్, ఎఫ్‌బిఓ కిష్టయ్య, వి.స్వాతి తదితరులున్నారు.

## తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తా

*చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త*



కెతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిప ఉద్యమాల్లో అమరులైన కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యంను ఉచితంగా అందజేస్తానని సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపథి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు డా॥ శివప్రసాద్ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిరా ్భవ దినోత్సవ వేడుకల సందర్భంగా పతంగికి చెందిన తెలంగాణ అమరులైన బోయ శ్రీధర్, పల్చం లోకేష్ కుటుంబ సభ్యులను ఆదివారం ఘనంగా సత్కరించారు. వారి కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యంను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డా॥నరేందర్, బాతరాజు ఆగయ్య, బండ శేఖర్,మిర్యాల సంతోష్, బోయ భిక్షం, నేరేడు మహేష్, చిట్యాల బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

*బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్య ంలో మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డిద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార ్యక్రమంలో మండల కాంగ్రదెష్ నాయకులు పంజాల రామాంజనేయులు, గోళి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, సింగలివిండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పంజాల పెంటయ్య, సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్య, బండారు ఆగమయ్యగౌడ్, పంజాల వెంటకేశం, బెండ ప్రవీణ్, పంజాల ప్రవీణ్, సామల వేణు, కాసుల సత్యనారాయణ, ప్రసాద్, వీరేశం, ముత్యాలు, మహేష్, వెంకటేశం, గోళి నర్సింహారెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, ఎండి.మోహిన్, శ్రీకాంత్, నిఖిల్‌రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నడిగూడెం,జూన్ 02, ప్రభాతవార్త :*



మండలంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ, మండల పరిషత్, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, తహసిల్దార్ హేమమాలిని, ఎస్సై అజయ్‌కుమార్, వైద్యాధికారి విద్యాసాగర్, మండల వ్యవసాయ శాఖాధికారి రాజగోపాల్, ఏపీఎం రామతులసి, ట్రాన్స్‌కో ఏఈ సైదా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సోమయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ధనవిజయలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, గ్రంధాలయ అధికారి సర్వయ్య, పశువైద్యాధికారులు అఖిల, రవికుమార్, ఎంపీవో దుర్గాప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ రామారావు, పంచాయతీకార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్‌లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ గేయాన్ని ఆలపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో కూడా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ బానాల కవితానాగరాజు, ఎంపీటీసీ గొండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పిల్లచెల్ల సత్యనారాయణ, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ఆర్.ఐ గోపాలకృష్ణ, దేవబత్తిని రమేష్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతి సాదించిన సిరిపురం విద్యార్థులు

*నడిగూడెం,జూన్ 02, ప్రభాతవార్త :*



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రతిభను చాటుకున్నారు. సూర్యాపేటలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ఔనత్యాన్ని నృత్య రూపంలో ప్రదర్శించి అందరి ప్రశంసలను అందుకున్నారు. మొదటి బహుమతిని గెలుచుకున్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే ఉత్సవాల్లో సిరిపురం పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతిని పొందారు. తిరిగి రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో ప్రతిభను చాటి తిరిగి మొదటి బహుమతిని పొందారు. కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే, అధికారులు విద్యార్థులను అభినందించారు. మెమోంటో ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరిని కూడా అధికారులు అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామంలోని నాయకులు ప్రతిభను చాటిన విద్యార్థులు వారిని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు.

## అనారోగ్యంతో కారోబార్ మృతి

### సంతాపం తెలిపిన పలువురు నాయకులు




**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త** గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయితీ సీనియర్ కారోబార్ బోడ మధు ఆదివారం అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల పలువురు నాయకులు గ్రామస్థులు సంతాపం తెలుపుతూ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.సంతాపం తెలిపిన వారిలో బిఆర్ఎస్ నాయకులు బద్దం రాంరెడ్డి, ఎడమ జాన్ రెడ్డి, బొడిగె భరత్ గౌడ్, గణేష్ గౌడ్,గ్రామ పంచాయితీ కార్యదర్శి యేలేందర్ రెడ్డి, కొమ్ము గిరి,మరియు గ్రామస్థులు ఉన్నారు.

## ఆకట్టుకున్న స్కేటింగ్ ప్రదర్శన

*నడిగూడెం,జూన్ 02, ప్రభాతవార్త :*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నడిగూడెంలో రెహన్ అనే విద్యార్థి జాతీయ జెండాతో నిర్వహించిన స్కేటింగ్ ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తహసిల్దార్, పోలీసు స్టేషన్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణల్లో స్కేట్ ప్రదర్శన నిర్వహించగా .. అదికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు విద్యార్థినిని అభినందించారు. కార్యాలయాల్లో జాతీయ జెండాను చేత పట్టుకుని ప్రదర్శన నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, తహసిల్దార్ హేమమాలిని, ఎస్సై అజయ్‌కుమార్, ఎంపీడీవో ఇమామ్, సింగిల్‌విండో చైర్మన్ రామారావు, కళాశాల ప్రిన్సిపల్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*గరిడేపల్లి,జూన్ 2 ప్రభాతవార్త*



గరిడేపల్లి మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ జెండా ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కవితారెడ్డి,పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఈట సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజి మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అధికారులు, రాజకీయపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు జాతీయజెండా ఎగురవేశారు. వివిధ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడివో వనజ,ఏపివో సురేష్,దఫ్రెజ్, ఆర్ఐ రాంబాబు, మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజి పిఏసిఎస్ చైర్మన్ బండా నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణానాయక్, ప్రధాని సైదులు, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాశెట్టి శ్రీహరి, రాంసైదులు, బెక్కం విజయ్,సిపిఐ పార్టీ నాయకులు కడియాల అప్పయ్య,ఎడ్ల అంజన్‌రెడ్డి, పంగ సైదులుతో పాటు మండలంలోని మాజి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

*నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త*



యువత స్వయం ఉపాధి తో కొత్త కొత్త మార్గాలలో ఆర్థిక ఎదుగుదలకు ప్రణాళికలు చేసుకుని ముందుకు సాగుతూ నలుగురికీ ఆదర్శవంతంగా నిలవాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వరేశం అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో చొక్కోళ్ళ అనిల్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పార్వతీ రామలింగేశ్వర ప్రొడక్ట్స్ కంపెనీని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అనిల్ వినూత్నంగా స్వయం ఉపాధికి కృషి చేస్తున్న వైనం అభినందనీయమని ప్రశంసించారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సంపత్, సమ్మద్, భరత్, గణేష్, తదితర నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

*చిలుకూరు, జూన్ 2 ప్రభాతవార్త :*



మండలకేంద్రంతో పాటు వివిద గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు బిజేపి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ పదేండ్ల పండుగ రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర వ్యహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, తహశీల్దా కార్యాలయంలో తహశీల్ధార్ ధృవకుమార్, బిఆర్ఎస్ పార్టీ జెండాను కస్తూరి నర్సయ్య, బిజేపి పథాకాన్ని మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి వివిద కార్యాలయాలలో ఆయా శాఖలఅధికారులు జాతీయ పతాకావిష్కరణ గావించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో ప్రతి ఒక్కరూ బాగా స్వాములు కావాలని కొరారు. ఈ కార్యక్రమాలలో జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, బిజేపి నాయకులు బత్తిని శ్రీనివాస్, కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అంభాల రాంబాబు, అల్సకాని జనార్ధన్, కొడారు రాంబాబు, కస్తూరి సైదులు, ఎస్‌కె పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

*చిలుకూరు, జూన్ 2 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రభుత్వ ఆదేశాలనుసారం బడిబాట కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ మరియు కరపత్రాలను పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎ కరుణాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కొరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ధృవకుమార్, ఎంపిడివో గిరిబాబు, ఉపాద్యాయులు దస్తగిరి, వెంకటేశ్వర్లు, రామారావు, ఆధినారాయణ, జానీమియా, సాదీర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మణ్ ఎస్‌కె రంజాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ యాదవ్ మృతి బాధాకరం


### ..కోదాడ మాజి ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**మోతె,2జూన్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లగూడెం,గోపతండా గ్రామానికి చెందిన పెరుగు మహేష్ యాదవ్, మాజి ఎంపిటిసి మృతి చెందడం బాధాకరం అని కోదాడ మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మహేష్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్,జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు,సర్వారం సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, మాజి ఎంపిపి ఝాన్సీ, శంకర్‌నాయక్, మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బోజియా ,కండక్టర్ వెంకన్న,నరేష్‌యాదవ్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*గుర్రంపోడ్, జూన్ 2, ప్రభాతవార్త:* గుర్రంపోడ్ మండల పరిధిలో గల పలు గ్రామాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పలు సంస్థలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి నేటితో పది సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని పలువురు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రస్తుతానికి సర్పంచులు కాలం ముగింపదంతో స్పెషల్ ఆఫీసర్లు జెండా ఎగురవేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్వాయి గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జెండా ఎగురవేసి తదానంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావ ఏర్పాటు కొరకు ఎంతో మంది తెలంగాణ బిడ్డలు బలి కావాలసి వచ్చింది అందరి కష్టార్జితంగా ఏర్పరుచుకున్న తెలంగాణాని అభివృద్ధి పథంలో ఎలాంటి సమస్యలు లేకుండా అందరం కలిసి ముందుకు తీసుకువెళ్ళాలని తెలిపారు. అమరులు



అయినటువంటి తెలంగాణ బిడ్డలను స్మరించుకుంటూ గట్టిగా జోహార్లతో జేజేలు కొడుతూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళారు. ఈకార్యక్రమం ముగింపు సమయంలో అక్కడికి వచ్చిన వారికి స్వీట్ పంపకాలు చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ యాదయ్య, అలివేలు మంగమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ యువత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# నేత్రపర్వంగా లక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞం



*కట్టంగూర్,జూన్ 2,ప్రభాతవార్త* లోక సుభిక్షం కోసం మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయంలో సంకల్పించిన వార్షిక శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. అత్యంత పుణ్యదాయకంతో పాటు మహిమాన్వితమైన ఈమహా యాగ క్రతువును ఏడాదిపాటు నిర్వహించడం అత్యంతవిశేషం. ఆదివారం 24వ ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. తొలుత శ్రీ లక్ష్మీనారాయణస్వామి మూలవిరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహాలు, కనకదుర్గ అమ్మవారు, శివలింగాలకు ప్రత్యేక పూజలు,పంచామృత అభిషేకాలు నిర్వ హించారు. ఆలయపూజారి శ్రీరామదుగు శ్రీనివాసశర్మ, వారి తనయులు, పంచాంగకర్త రామదుగు అశ్విన్ కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో మహాయాగాన్ని మంత్రోచ్ఛరణల మధ్య జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమం ఎంతో విశేషమైన ఫలితాలను ఇస్తుందని, ఇంతటి మహి మాన్వితమైన యాగాన్ని మన గ్రామంలోని ఆలయంలో ఏడాది పాటు నిర్వహించడం అత్యంత అరుదైన విషయంగా చూడాలన్నారు. ఈయాగ నిర్వహణ వల్ల గ్రామం, దేశం సుభిక్షంగా వర్ధిల్లాలడంతో పాటు లోక కళ్యాణం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భక్తులు ఇల్లెందుల సీనియర్ జర్నలిస్ట్ ఇల్లెందుల గోపీనాథ్, మనెమ్మ, గుండు రూప, కొత్త శోభ,మీలా పావని, ఇల్లందుల సంధ్య, మీలా అంజలి,కాపుగంటి రాజ్యం,కోమటి భాస్కర్, బండారు అరుణ్ కుమార్, ఇల్లందుల సందీప్, మీలా సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్,జూన్ 2,ప్రభాతవార్త*



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం ఇటీవల ప్రమాదాల భారిన పడి మరణించిన కట్టంగూర్ మండలం ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేఖల పాపయ్య కుటుంబానికి రూ. 2లక్షల బీమా చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అలుగుబెల్లి శేఖర్‌రెడ్డి, మేడబోయిన అంజనేయులు, రేకల బిక్షం, పులిగిల్ల వెంకన్న, రేకల ప్రేమ్‌సాగర్, రేకల సాయి, రేకల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా

## శ్రీసాయి మణికంఠ వార్షికోత్సవం

### భారీగా తరలివచ్చిన భక్తులు



**కట్టంగూర్, జూన్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రంలో కొలువైవున్న శ్రీసాయిమణికంఠ దేవాలయ 14వ వార్షికోత్సవాన్ని ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను ఆలయ పూజారి డాక్టర్ కొటారు సత్యనారాయణశర్మ, శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్‌శర్మ,పూలగురుస్వామి వంగూరి లక్ష్మయ్యల చేతుల మీదుగా కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో మహాగణపతిహోమం, ఆలయమూర్తులకు విశేష పూజ,అష్టోత్తర శతకలశ



పూజ, కలశాభిషేకం,అయ్యప్పస్వామివారికి నవాభిషేకములు, సాయిబాబా స్వామి వారికి అభిషేకము,మహాపడిపూజ, నైవేద్యనివేదన, అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను భక్తిపూర్వకముగా నిర్వహించారు. ఈసంద ర్భంగా జరిగిన ఆలయ పూజల్లో టిపిసిసి నాయకులు దైద రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగివుండాలని, దైవారాధనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈసందర్భంగా ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహ, నర్సింగోజు బాబు స్వామి, గుడిపాటి శివప్రసాద్, రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్,చిక్కు బుచ్చిబాబు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సీపీఐ కార్యాలయంలో

## జాతీయ జండా ఆవిష్కరణ

*డిండి, జూన్ 2, ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జండాను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు,ఎలిమినేటి హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,నాయకులు దుబ్బ శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*తిరుమలగిరి, జూన్ 2, ప్రభాతవార్త :* తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ గీతాన్ని ఆలాపరించారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవుట్ కార్యాలయాల్లో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారన సుధా. మర్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, పోలీస్ స్టేషన్‌లోన సీఐ రఘువీరారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో డి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నెమరుగముల స్నేహలత. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుల వై నరేషన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుల ఎస్ రఘునందన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం తెలంగాణ గీతాన్ని ఆలాపరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 2 ప్రభాతవార్త* సంస్థానారాయణపురం మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*చండూరు,2జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇందిరాగాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగా ఫలితంగానే తెలంగాణ కల సాకారం అయ్యిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులు,దూస గణేష్, సోమ శంకర్, దోటి శివ,మాదగోని స్వామి,తడకమల్ల అశ్విని, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్,సామ వెంకట్‌రెడ్డి, చెనగాని శేఖర్,చిట్టిప్రోలు వెంకటేశం, వడ్డపెల్లి శేఖర్,చంద్రమౌళి,సామ సత్యనారాయణరెడ్డి, కారింగు రాజు,పున్న నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు ఉపేందర్‌రెడ్డికి సన్మానం

*చండూరు,2జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డిని ఆదివారం గొల్లగూడెం తాజా మాజి సర్పంచ్ సాపిడి రాములు,చండూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాద సుదాకర్‌గౌడ్, అయితరాజు మల్లేష్,తదితరులు ఉన్నారు.

# మునుగోడునుండి హైద్రాబాద్‌కు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

*మునుగోడు,2జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రం నుండి తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పలువురు తరలి వెళ్లారు. నాటి ఉద్యమంలో జెఏసితో కలిసి మునుగోడు నియోజకవర్గంలో చురుకైన పాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్ పోగుల ప్రకాష్,నేతలు ఈదులకంటి కైలాష్, తిరందాస్ శ్రీనివాస్, ఉద్యమకారులు మాల్గ యాదయ్య,మేడి అశోక్,తదితరులు ఉదయం 6 గంటలకు మునుగోడు నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎంపిడివో కార్యాలయం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసి బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు వివిధ మండలాల నుండి నాటి ఉద్యమ నాయకులతో పాటు ఐకెపి ఎపిఎం మహేశ్వర్‌రావు, అదేవిదంగా సిసి పాలకూరి అంజయ్య,పెంబల్ల శంకర్, మునుగోడు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సహాయంగా రూ.5వేలు పంపించారు. ఆదివారం లక్ష్మయ్య దశదినకర్మ హాజరైన బాకీ వెంకన్న మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాల వారికి చేతనైన సహాయం శ్రీనివాస్ గౌడ్ అందిస్తున్నారని తెలిపారు. ఆయన వెంట తలపాక మహేష్, మందుల మల్లేష్, మందుల నాగరాజు, శేఖర్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

*మునుగోడు,2జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు మండల వ్యాప్తంగా అధికారులు ,ప్రజా ప్రతినిధులు ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన వేడుకల్లో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రత్యేక అధికారులు,మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.నరేందర్,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ నాగయ్య,శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సిడిపివో కవిత, మహిళా సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు రుక్మిణి,వివిద కార్యాలయాలలో అధికారులు ,ప్రజా ప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విజయాలను ,అమరవీరులను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె.పూజ,ఎంపివో స్వరూపరాణి, డిప్యూటి తహసీల్దార్ నరేష్, వ్యవసాయ శాఖ అధికారి ఎస్.శ్రీనివాస్‌గౌడ్, ఆర్అండ్‌బి ఏఈఈ శిరీష, ఎంపిటిసిలు భీమనపల్లి సైదులు, ఈద నిర్మల శరత్‌బాబు,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్ , వివిద మండల కార్యాలయాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*చండూరు,2జూన్,ప్రభాతవార్త :*

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండలంలోని అన్ని కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో అనురాధ,తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ దశరథ, పోలీస్ స్టేషన్‌లో సిఐ వెంకటయ్య,ఎస్.సురేష్‌కుమార్‌లు జాతీయ జెండా ఎగురవేశారు.అదేవిదంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ వెంకటమణి కరణ్,పలు ప్రభుత్వ ,ప్రైవేట పాఠశాలల్లో ,గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు ఆవిర్భావ వేడుకలను జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ తరలి వెళ్లిన మండల ఉద్యమకారులు

**నూతనకల్,2జూన్,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించడానికి, ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి పలు మండలాల నుండి ఆదివారం తెలంగాణ ఉద్యమకారులంతా



తరలి వెళ్లినట్లు మండల తెలంగాణ ఉద్యమకారుడు తీగల మల్లారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించామని అన్నారు.ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించి ఆనాటి నుండి నేటి వరకు ఉద్యమాలు చేసిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అవతరణ దినోత్సవాలకు మండలం నుండి బయలు దేరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ ఉద్యమకారులతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఉద్యమకారులు ఉన్నట్లు తెలిపారు.వారిలో జిలకర చంద్రమౌళి, అవిలేని నాగిరెడ్డి, నాయకులు పచ్చిపాల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ కోసం అమరుల త్యాగాలను మరువలేం

వారి ఆకాంక్షలు అనుగుణంగా పనిచేస్తా : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 2 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు చేసిన ప్రాణత్యాగాలు మరువలేనివని, చాలా గొప్పవని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం తెలంగాణ కోసం ఢిల్లీలో పోరాటం చేసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్, చౌటుప్పల్ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నెట్లు శ్రీకాంత్ తదితరులు ఆదివారం రాజగోపాల్‌రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ త్యాగాలు సోనియా గాంధీ నిర్ణయంతో ఏర్పడ్డ తెలంగాణను పదేళ్ల కేసిఆర్ కుటుంబం చేతల్లో బందీ అయ్యిందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకులు

*పెద్దఅడిశర్లపల్లి,జూన్02,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు ఆదివారం నాడు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యలయం ముందు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,ప్రాథమిక సహకార పరమితి సంఘం ముందు పిఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి,తహశీల్దార్ కార్యలయం ముందు తహశీల్దార్ శ్రీనివాస్‌రావు,మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయం ముందు ప్రత్యేకాధిరి,ఎంపిడివో ఎల్.చంద్రమౌళి జాతీయ పతాకాని ్న ఎగురవేసినారు. ఈ సందర్భంగా ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అమరుల త్యాగాలను స్మరించుకున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,ఎంపీటీసీ అలుగుబెల్లి వె ంకటేశ్వర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ తేరా సత్యనాయరణరెడ్డి,మాజీ సర్పంచ్ పల్లె సత్యనారయణ,నాయకులు పాల్వాయి రంగారెడ్డి, దర్మరెడ్డి, పాల్వాయి డాక్టర్ వెంకట్‌రెడ్డి,ఘనపురం శంకర్, యాదగిరి, గోర్ల శ్రీను,లింగయ్య, కొండల్, నాగేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కృష్ణ, స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజుతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా కార్యాలయ బాధ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుకు ప్రాణాలను అమరవీరులను స్మరించుకున్నారు. ఈ అవతరణ దినోత్సవంలో వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

రామన్నపేట, జూన్2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యా లయంలో తహసీల్దారు లాల్‌హదూర్ జాతీయ జెండాను ఆవిష్కరించంగా, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎం.పి.పి పూస బాలమణినర్సయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేసారు. ఈకార్యక్రమంలో వైస్ ఎం.పి.పి ఉపేందర్, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, ఎం.పి.టీ.సిలు ఎం.డి రేహన్, మాదారి జ్యోతి, వనం హర్షిణీచంద్రశేఖర్, బడుగు రమేష్, ఎం.డి జమీరుద్దీన్, నంద్యాల భిక్షంరెడ్డి తదితరులు పాల్గొనగా వెల్లంకి, సర్నేని గూడెంలలో ఎం.పి.టీ.సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, ప్రత్యేకాధికారి ప్రశాంత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సుధలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

రామన్నపేట, జూన్2 ప్రభాతవార్త



ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతీ ఒక్కరూ దైవారాధనలో పాల్గొనాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సూచించారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో జరిగిన నాభిశిల (బొడ్రాయి) వేడుకల్లో భాగంగా ఆదవారం మండల మహిళా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు గాదె శోభారాణి ఇంట్లో పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట గ్రామంలోని పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:** ఆదివారం కొండమల్లేపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ బోనాలు తీసి బొడ్రాయికి నీరు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. బొడ్రాయి సందర్శనకు వెళ్లిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి పూజలు నిర్వహించి కొండమల్లేపల్లి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, మారం రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, నీల లక్ష్మయ్య, మైల బుచ్చిరెడ్డి, బొడిగె సాంబశివగౌడ్, ఉట్కూరి వేమన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లేష్ యాదవ్, వెంకటయ్య, రామలింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియూ తెలుగు శాఖ విభాగాధిపతిగా నేరడ వాసి రాములు

చిట్యాల రూరల్, జూన్ 2, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, ఆచార్య పిల్లలమర్రి రాములు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదారాబాద్ (హెచ్‌సియూ) తెలుగుశాఖ విభాగాధిపతిగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు చిట్యాల ప్రమోద సాహితీ సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని నేరడ గ్రామంలో నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే విద్యను పూర్తిచేసి సెంట్రల్ యూనివర్సిటీ లో తెలుగు విభాగాధిపతిగా నియమితులవ్వడం అభినందనీయమన్నారు. ప్రఖ్యాత పేరొందిన యూనివర్సిటీలో ఉద్యోగం సంపాదించడమే కాకుండా, అనేక సాహిత్య కార్య క్రమాలలో విశిష్ట సేవలందిస్తూ కవి, రచయితగా ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించిన ఆచార్య పిల్లలమర్రి రాములుకు శుభాకాంక్షలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో చిట్యాల ప్రమోద సాహిత వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సాహితి సమన్వయ కర్త ఎల్లోజు బ్రహ్మాచారి, ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రముఖ చరిత్రక గ్రామనామాల పరిశోధకులు డాక్టర్ మండల స్వామి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కుకుడాల గోవర్దన్, ప్రముఖ కవి, రచయిత సాహితి విశ్లేషకులు పెరుమాళ్ళ ఆనంద్, ప్రముఖ కథా రచయిత, కార్టూనిస్టు పాటి మోహన్‌రెడ్డి, కవి, రచయిత రావిరాల బుచ్చయ్య, మిర్యాల ప్రకాష్, కాసుల ఆంజనేయులు , దాసరి శ్రీరాములు, కందిమల్ల కృష్ణారెడ్డి, కంచి రవికుమార్, సోమిరెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కేతేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల పరిధిలో గల పలు గ్రామాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పలు సంస్థలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి నేటితో పది సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని పలువురు తెలిపారు. పలువురు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావ ఏర్పాటు కొరకు ఎంతో మంది తెలంగాణ బిడ్డలు బలి కావాలసి వచ్చింది అందరి కష్టార్జితంగా ఏర్పరుచుకున్న తెలంగాణని అభివృద్ధి పథంలో ఎలాంటి సమస్యలు లేకుండా అందరం కలిసి ముందుకు తీసుకువెళ్ళాలని తెలిపారు. అమరులు అయినటువంటి తెలంగాణ బిడ్డలను స్మరించుకుంటూ గట్టిగా జోహార్లతో జేజేలు కొడుతూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళారు.

## తెలంగాణ దశాబ్ది వేడుకలకు హాజరైన ఉద్యమకారులు

చిట్యాల రూరల్, జూన్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానాలు పంపింది. ఈ మేరకు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పల్లపు బుద్దుడుకి కూడా ఆహ్వానం పంపించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని తనసహచార ఉద్యమకారులతో కలిసి పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన దశాబ్ది వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో దశాబ్ద కాలం పాటు శ్రమించి పోరాడిన ఉద్యమకారులను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల స్థలం, పింఛన్ ఇస్తామని ఇటీవల ప్రకటించి ఉద్యమకారులను గౌరవించిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కూడా ఆహ్వానాలు పంపించి గౌరవించడం పట్ల సిఎం రేవంత్‌రెడ్డికి మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




## అందరూ పోగై.... జ్ఞాపకాలు పంచుకొని...

చిట్యాల రూరల్, జూన్ 2, ప్రభాతవార్త: చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 07 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న ఆ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆదివారం నార్కట్‌పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆనాడు పాఠాలు బోధించి ఉన్నతులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు బురహరుద్దీన్, రవీందర్‌రెడ్డి, అచ్చయ్య, సుందరయ్య, సాగర్ల సత్తయ్య, పద్మ, శైలజ లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన



వారంతా 18ఏళ్ళ విరామం తర్వాత ఒక్కచోట కలుసుకున్నారు. ఒకరికొకరు కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ప్రస్తుత చిరునామాలు ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. గత బాల్యపు మధుర స్మృతులను గుర్తు చేసుకొని స్వీయ చిత్రాలు తీసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగర్ల నరేష్‌యాదవ్, నర్రా శ్రీకాంత్‌రెడ్డి, జాల రమేష్, రాచకొండ వెంకటేష్, నాగటి విష్ణు, పావని, సరిత, ప్రశాంతి, స్వాతి, సుకన్య, జ్యోతి , మీనాక్షి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెలో.. వాడ వాడలో మువ్వొన్నెల జెండాలను ఎగురవేశారు. చౌటుప్పల్ డివిజన్ రెవిన్యూ కార్యాలయంలో ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఆవరణలో జడ్జీ మహతి వైష్ణవి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ హరిక్రిష్ణలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి, మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఏఓ ముత్యాల నాగరాజులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, కార్మిక సంఘాల కార్యాలయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో మలిదశ తెలంగాణ ఉద్యమ కారులను, మున్సిపల్ సిబ్బ ందిని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, మాజీ ఎంపిపిలు, జెడ్పీటిసిలు, మాజీ సర్పంచులు తదితరులున్నారు. అదే విధంగా వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే



**బాధ్యతలను విస్మరించకుండా దేశాభివృద్ధికి పాటుపడాలి**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**









నల్గొండ, ప్రభాతవార్త, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదేనని, అమర వీరుల త్యాగం వెలకట్టలేనిదాని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో మనమంతా భాగస్వాములమని, అమరులైన తెలంగాణ బిడ్డలందరికి నివాళులు అర్పించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గళనిన స్మరించుకోవడమే కాకుండా భవిష్యత్తు కోసం ఎదురుచూడాల్సిన రోజుని, ఎందరో అమరవీరుల త్యాగఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని, వేలాది మంది బిడ్డలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బలి అయినందున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజలు అందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన అన్ని వర్గాల వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారాన్ని కోరుచూ జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాటి తెలంగాణ పోరాట అమరుల జ్ఞాపకార్థంగా నగరంలో గన్ పార్క్ వద్ద స్థూపాన్ని కట్టించినట్లు ఈ స్థూపమే మలి దశ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరములు పూర్తి చేసుకొని 11వ సంవత్సరములో అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భములో జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు సందర్భంగా జిల్లా ప్రజలందరికి నా హృదయ పూర్వక తెలంగాన రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 1969 ఉద్యమానికి ప్రత్యేక ప్రస్థానం గలదన్నారు. ఈ ఉద్యమంలో దాదాపు 300 మందికి పైగా అమరులయ్యారని తెలిపారు. రెండవ దశ ఉద్యమంలో 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం ఐక్య కార్యాచరణ సమితి చేతుల్లోకి వెళ్ళడంతో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేసినట్లు వివరించారు. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసిందని, ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసిందని తెలిపారు. 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందిందని, 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుచేయబడి, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందిందని తెలిపారు. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్, 2, 2014న తెలంగాన రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా రాష్ట్రం అంతటా తెలంగాణ చరిత్ర సంప్రదాయాలను ప్రదర్శించే సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. స్వతంత్ర సమరయోధులను సన్మానించారు. అనంతరం పోలీస్ సేవా పథకాలను ప్రదానం చేవారు. అంతకుముందు క్లాక్ టవర్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టరన అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో జిలాన ఎస్పీ చందనాదీప్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అదనపు ఎస్పీ రాములు నాయక్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







**జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ గారితో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా ప్రజలకు అధికారులకి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వరాష్ట్రంలో జిల్లా ప్రజలకు పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఏ.ఆర్.యస్.ఐ ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్స్ సుదర్శన్ చారి విజయ శేఖర్‌లకు ఉత్తమ పోలీస్ సేవ పథకాలను కలెక్టర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. అంతకుముందు క్లాక్ టవర్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్‌తో కలిసి అమరులకు నివాళులర్పించారు. అనంతరం సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు కలిగి ఏర్పాటు చేసిన కన్స్యూమర్ స్టోర్‌ను పునర్నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేసన, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసన, సిఐలు, ఆర్.ఐలు, యస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల ఊసేలేని సర్కార్ స్కూళ్లు



**చింతపల్లి మండలంలో ఘటన**

**పాలెంతండా, ఎర్రమట్టి తండాలో పంతుళ్ల వనితనం**

**విధులకు గైర్హాజరు, ఎగరని జాతీయ జెండా**

**ఇదేం చోద్యం అంటున్న గ్రామస్తులు**

చింతపల్లి, 2జూన్, ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వాడవాడల ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా ప్రభుత్వ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఇంతవరకు బాగానే ఉంది కానీ మండలంలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగరలేదు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చి దిద్దాల్సిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అందుకు భిన్నంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు హాజరు కాకపోవడమే కాకుండా జాతీయ జెండాను అవమానించారు. వివరాల్లోకి వెళితే.. చింతపల్లి మండలంలోని పాలెతండా ,ఎర్రమట్టి తండా గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేయకుండా పాఠశాల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంవహించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో వేడుకలకు సైతం హాజరు కాలేదు. జెండాను ఎగురవేయడం కూడా మరిచారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం బడిబాట కార్యక్రమాలలో భాగంగా మూతపడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని పిల్లల తల్లిదండ్రులను చైతన్యవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంట్ ఎన్‌రోల్‌మెంట్‌కు సహకరించాలన్న ఆదేశాలను ఈ పాఠశాల ఉపాధ్యాయులు ధిక్కరించారు. మూతబడిన పాఠశాలలోని ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పై ఏస్కూల్లో విధులు నిర్వహిస్తున్నా ఏప్రిల్ 22న సొంత పాఠశాలలకు వెళ్లి ఆ గ్రామంలో పిల్లల తల్లిదండ్రులను కలిసి వచ్చేవిద్యా సంవత్సరానికి 2024-25 పాఠశాలలు తిరిగి ఓపెన్ ప్రయత్నాలు, సన్నాహాలు చేసుకోవాలని జిల్లా విద్య శాఖ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఉపాధ్యాయులు తమ బాధ్యతను విస్మరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఎంఈవో గురువారావు వివరణ:**



గత 3సంవత్సరాలు పాఠశాలలు ప్రారంభంలో లేనందున పాలెం తండా ఉపాధ్యాయుడు హాజరైయ్యారు. జెండా కర్ర అంగన్వాడీ కేంద్రంలో ఉండటం వల్ల తాళం కీ లేకపోవడంవల్ల గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్నాడు. ఎర్రమట్టి తండాలో పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుడు డిప్యుటేషన్‌పై గోడకొండ్ల స్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాల ప్రారంభంలో లేనందున జెండా ఆవిష్కరణ జరగలేదని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు

# కౌంటింగ్ ఏర్పాట్లు సర్వం సిద్ధం

### జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే తెలిపారు. ఆదివారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియా సిబ్బందితో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈనెల 4వ తేదీన అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం 343 పోలింగ్ కేంద్రాలకు గాను 20 టేబుల్లు, 18 రౌండ్లు, మునుగోడు సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు గాను 18 టేబుల్స్, 18 రౌండ్లు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుల్లు, 19 రౌండ్లు, నకిరేకల్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 23 రౌండ్లు, తుంగతుర్తి సంబంధించి 326 పోలింగ్ కేంద్రాలకుగాను 18 టేబుల్స్, 19 రౌండ్లు, ఆలేరు సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 23 రౌండ్లు, జనగాం సంబంధించి 278 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 20 రౌండ్ల ద్వారా కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ సంబంధించి ప్రతి టేబులు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగన అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, మైక్రో అబ్జర్వర్‌తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్లు నమోదు చేస్తారని, పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని, హోమ్ ఓటింగ్, విధులలో ఉన్న సిబంది సంబంధించిన ఓట్లను 14 టేబుల్స్ ద్వారా కౌంటింగ్ జరుగుతుందని, ఒక టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్‌లు, తహసిల్దారు స్థాయి ఎ.ఆర్.ఓ ఉంటారని, 14 టేబుల్స్ సంబంధించి ఎఆర్ఓలు ఉంటారని తెలిపారు. దీనితో పాటు సర్వీసు ఓటర్లకు సంబంధించి ఇటిపిబిఎస్ పద్ధతితో స్కానింగ్ ద్వారా కౌంటింగ్ నమోదు చేయబడుతుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి రెండు సార్లు శిక్షణ ఇచ్చామని, ఇద్దరు అబ్జర్వర్లు రాబర్ట్ సింగ్ క్షేత్రమయిమ్, ఎండి.ఎజబా హుస్సేన్, కౌంటింగ్ ప్రక్రియలను పరిశీలిస్తారని తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి డ్యూటీ పాస్ ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్క టేబుల్‌కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి కూడా పాస్లు ఇవ్వడం జరుగుతుందని, పాస్లు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం బ్యాలెట్ కౌంటింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.. అరోరా కాలేజీలో కౌంటింగ్ కోసం మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి స్ట్రాంగ్ రూమ్ వద్ద సిఐపిఎఫ్ భద్రతా సిబ్బందితోపాటు స్టేట్ సాయుధ సిబ్బంది, ఎఆర్ ఫోరన్స, సివిల్ ఫోర్స్ ఉంటుందని, అలాగే స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్ కూడా ఉంటుందని, పాస్లు లేకుండా ఎవరూ అనుమతించబడరని, పోలీసు బారికేడింగ్ నుండి వాహనాలను అనుమతించరని, రిటర్నింగ్ అధికారి, అబ్జర్వర్స్, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. మీడియా పాయింట్ కోసం ఏర్పాటు చేశామని, మీడియా సిబ్బంది ఎస్కార్ట్ అధికారితో వెల్లి కవర్ చేయాలని, అభ్యర్థులకు అన్ని సెగ్మెంట్లకు అనుమతి ఉంటుందని, పోలింగ్ ఏజెంట్లకు మాత్రము వారి కౌంటింగ్ హాలుకు మాత్రమే అనుమతి ఉంటుందని, అలాగే పోలీసు హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేశామని, అలాగే కౌంటింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలియజేస్తూ కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ ఉన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### రెపరెపలాడిన జాతీయ జెండాలు

**నల్లగొండ అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయాల పైన ఆయా పార్టీల పార్టీ కార్యాలయాల వద్ద నాయకులు జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జాతీయ జెండా ఎగరవేవారు. అంతకుముందు గడియారం సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు టీ పూర్ణచంద్ర, జె శ్రీనివాస్, ఏ ఎస్ పి రాములు నాయక్, డిఆర్ఓ డి రాజ్యలక్ష్మీ, ఆర్డీవో రవి, వివిధ శాకల అధికారులు నాయకులు పాల్గొన్నారు. జిల్లా కోరుడన నందు జిల్లా ఎం నాగరాజు జాతీయ జెండాను కార్యక్రమంలో బార్ అసోషియేషన్ సభ్యులు, లాయర్లు పాల్గొన్నారు. జిల్లా పరిషత్‌లో చైర్మన్ బండ నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు కొప్పు రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా జైలు నందు జైలు సూపర్డెంట్ ఎల్ దేవాల జాతీయ జెండా నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జాతీయ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ నేతలు భారీ ఎత్తున ర్యాలీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు స్మరించుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి గడియారం సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీగా కార్యకర్తలు తరలివచ్చి అమరవీరుల స్థూపానికి, మాలిదశ తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలంఓ డిసిపి అధ్యక్షులు కే. శకంర్ నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల్ల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ లబ్బగోని రమేషన గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ ఎంపీపీ మనిమిదే సుమన్, వంగూరి లక్ష్మయ్య, మహిళా నాయకురాలు సంకు ధనలక్ష్మి, కౌన్సిలర్లు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# అభివృద్ధి పథకాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** అభివృద్ధి పథంలో మనందరం భాగస్వామ్యులవుదామని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కెలక్టరు జాతీయ పతాకావిష్కరణ గావించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు భువనగిరి పట్టణంలోని అమరువీరుల స్మారక స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరములు పూర్తి చేసుకొని పదకొండవ సంవత్సరములో అడుగుపెడుతున్న సందర్భమున జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మిక, కర్షక, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ నా హృదయ పూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచే తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ, మన తెలంగాణ మహాకవి దాశరథి కీర్తించినట్లుగా నా తెలంగాణ కోటి రతనాల వీణ ఎందరో త్యాగధనులు, ఎన్నో వనరులు, మరెంతో చారిత్రక సంపద మన వారసత్వం, స్వపరిపాలన, సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం విజయవంతమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రముగా జూన్ 2న ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది అమరులైనారని, వారందరికీ నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాలలో రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర వతరణ దినోత్సవ సందర్భంగా మన జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్లి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకర్లకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అదేవిధంగా శాంతి భద్రతలు కాపాడటంలో తమవంతు కృషి చేస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందిస్తూ, అందరం కలిసి తెలంగాణ అభివృద్ధిలో పునరంకితమవుదామని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎ.సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూనాయక్, జడ్పిటీసీలు బీరు మల్లయ్య, కుడుదల నగేశ్, ఎంపీపీలు నరాల నిర్మల, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చింతపల్లి గ్రామానికి ఏమైంది "వార్త" కథనానికి స్పందించిన కలెక్టర్

### వరుస మరణాలపై నివేదిక ఇవ్వాలని వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు

### జిల్లా అధికారుల ఆదేశాలమేరకు నివేదిక పంపనున్న మండలాధికారులు

### రాజకీయాలకు అతీతంగా మైసమ్మ పండగపై గ్రామస్తుల చర్చ






చింతపల్లి గ్రామానికి ఏమైంది

**చింతపల్లి, 2జూన్, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ఇటీవల సంభవిస్తున్న వరుస మరణాలపై ఆదివారం వార్త దినపత్రికలో ప్రచురితమైన "చింతపల్లి గ్రామానికి ఏమైంది" అనే ప్రత్యేక కథనానికి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన స్పందించారు. వరుస మరణాలపై తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో అప్రమత్తమైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మండల వైద్యశాఖ అధికారులనుపూర్తి నివేదికను పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారుల ఆదేశాలతో మండలాధికారులు నివేదిక ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఇదిలా ఉంటే చింతపల్లి గ్రామంలో వరుస మరణాలపై వార్త దినపత్రికలో వచ్చిన కథనం వాస్తవమేనని గ్రామస్తులు కూడా స్పందించారు. ంతపల్లి మండలంలో వరుస మరణాలకు బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలలో గ్రామ దేవతలందరికీ ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించాల్సి ఉందని కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల కోట మైసమ్మకు పండుగ చేయలేదని ,దీంతో గ్రామానికి కీడు ఏర్పడిందని ఏర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఎక్కడ చూసినా ఇద్దరు ముగ్గురు కలిసి వార్త కథనంపై చర్చిస్తున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ ఏకమై మైసమ్మ పండుగను నిర్వహించాలని గ్రామ ప్రజల్లో నెలకొన్న భాయాన్ని తొలగించి చైతన్యం తీసుకురావాలని ఒక కమిటీగా ఏర్పడి పండుగ విషయం ప్రస్తావించాలని మాట్లాడుకుంటున్నారు. నాభిశిల పున: ప్రతిష్ట చేసేటప్పుడు కోట మైసమ్మ తల్లిని విస్మరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దున్నపోతును బలి ఇచ్చే ఆచారం అనాదిగా వస్తుందని, ఈ ఆచారాన్ని అమలు చేయకపోవడం వల్లనే మైసమ్మ తల్లి ఆగ్రహించి గ్రామానిక కీడు ఏర్పడి మరణాలు సంభవిస్తున్నాయని ,వార్త కథనంలో వాస్తవం ఉందని, ఇటు గ్రామ పెద్దల, ప్రజల ,అధికారుల దృష్టికి వచ్చేలా చేసిన వార్త పత్రికకకు ధన్యవాదాలు తెలిపారు.

## అటో యూనియన్ అధ్వర్యంలో డ్రైవర్‌కు చేయూత

మిర్యాలగూడ, జూన్ 2 ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన అటో డ్రైవర్ షేక్ మస్తాన్‌కు స్నేహ అప్పి అటో యూనియన్ అధ్వర్యంలో యూనియన్ గౌరవ



అధ్యక్షులు పత్తిపాటి నవాబ్ చేతులమీదుగా అదివారం రూ.10వేల నగదు, 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవాబ్ మాట్లాడుతూ అపదలో ఉన్న డ్రైవర్‌ను అదుకునేందుకు అటో కార్మికులు, యూనియన్ నాయకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండి జహంగీర్, షేక్ సలీం, అటో యాజమానులు, డ్రైవర్లు శ్రీను, రాజు, శంబయ్య, వెంకన్న, బాలు, సైదులు, సత్యం, అకుల శ్రీను, వెంకట్‌రెడ్డి, అమిర్ పాల్గొన్నారు.

## త్యాగ ఫలితాలు పేద ప్రజలకు అందాలి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

నీళ్లు నిధులు నియామకాల కొరకు పోరాడి అసువుల బాసి అమరులైనటువంటి అమరవీరుల త్యాగ ఫలితాలు తెలంగాణ పేద ప్రజలకు అందాలని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో గల అమరవీరుల స్థూపానికి, తెలంగాన తల్లి విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలు జరుప ుకుంటున్న తరుణంలో యాదగిరిగుట్ట పట్టణ కేంరదంలో అధికార పార్టీ నాయకులు గానీ అధికారులు గానీ అమరవీరుల స్థూపాన్ని తెలంగాణ తల్లిని విస్మరించడం భావ్యం కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహా గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్, శేషగిరిరావు, తెలంగాణ ఉద్యమ నాయకుడు రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.






## అవార్డు మరింత బాధ్యతను పెంచింది: లక్ష్మణ్‌యాదవ్

మిర్యాలగూడ, జూన్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల వేళ జిల్లా కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనాదీప్తిల చేతుల మీదుగా అవార్డును అందుకోవడం తనపై మరింత బాధ్యతను పెంచిందని మిర్యాలగూడ డిఎస్‌పి కార్యాలయ ఉద్యోగి కట్టెబోయిన లక్ష్మణ్‌యాదవ్ అన్నారు. అదివారం అవార్డును అందుకున్న అనంతరం స్థానికంగా మాట్లాడారు. చదువు పూర్తయ్యాక పోలీస్‌శాఖఉద్యోగంలో చేరి



సామాన్యుల రక్షణకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత డిఎస్‌పితో పాటు ఎంతో మందిఉన్నతాధికారుల పర్యవేక్షణలో వారి సూచనలతో ఎన్నో కేసుల్లో బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేసిన పనితీరుతనకు సంతృప్తిని ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో అవార్డునందుకోవడం అనందంగా ఉందన్నారు.

## రాజాపేటలో వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దశమ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం అన్ని గ్రామాల్లో వాడవాడలా జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రత్యేక అధికారుల పాలన కావడంతో గ్రామపంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు జెండా ఎగురవేయగా, ఎంపీపీ కార్యలయం వద్ద ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దామోదర్, ఆయా పాఠశాల్లో అంగన్వాడీ కేంద్రాల వద్ద ప్రదానోపాధ్యాయులు, టీచర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ కార్యాలయాల వద్ద ప్రధాన కోడళ్లలో ఆయా పార్టీల నాయకులు బాధ్యులు జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర గీతాన్ని అలపించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా కార్యాలయాల బాధ్యులు జెండాని ఎగురవేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్ మరో సామాజిక నిర్ణయం

మిర్యాలగూడ, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ అవిర్భావం దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మరోసారి సామాజిక నిర్ణయాన్ని ప్రకటించారు. తెలంగాణ దినోత్సవం సందర్భంగా అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళు లర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు తన వేతనంలో కొంత మొత్తాన్ని వారికే ప్రతి నెల వేతనంగా అందించనున్నట్లు ప్రకటించారు. ఎన్నికల హడావుడిగా ముగియడంతో ఇక నుండి గ్రామాలు, తండాలు, వార్డులలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పదేళ్లలో నియోజకవర్గం జరిగిన అభివృద్ధిపై అధికారులుతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల పర్యటనకై త్వరలో ప్రణాళిక ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, కవులు, సకల జనుల పోరాట పలితంగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటించిన సోనియగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు స్కైలాబ్‌నాయక్, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి,కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణతో పాటు మైబెల్లీ, జానకీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అర్డీఓ కార్యాలయంలో శ్రీనివాస్‌రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, డిఎఓ లక్ష్మి, తహశీల్ధార్ హరిబాబు, డిప్యూటి తహశీల్దార్లు హాజీ, కల్పన, కౌన్సిలర్ సలీం,సీనియర్ అసిస్టెంట్ సుహాసిని, డిఐ బాలాజీ, జమాలొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్





అమరవీరులస్థూపం వద్ద మున్సిపల్ చైర్మన్ భార్గవ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యూసుఫ్, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ భరద్వాజ్, ఎపిఓ కళావతి, ప్రజాప్రతినిధులు నూకల హన్మంతరెడ్డి, జగ్గారెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు పోశయ్య,ఫీరోజ్, టిఎలు రాజేశ్వరి, రేణుక, సిబ్బంది మౌనిక, మణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి,నాయకులు మైబేల్, నంద్యాల జాన్‌రెడ్డి, కొండా జోష్‌గౌడ్,జంగిలి లింగయ్యయాదవ్, కుర్ర వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ హరిబాబు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి రామకృష్ణారెడ్డి,అర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అవిర్భావం దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలోని సిడిపిఓ మమత జాతీయపతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేవతి,పద్మ, మాధవి, రాధిక, నజీమా, సుశీల, లీలా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, ఏచూరి అనంతరాములు,శ్రీనివాస, బొంగరాల మట్టయ్య, రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వహక కార్యదర్శి పొగుల సైదులుగౌడ్, చవల వెంకటేశశ్వర్లు, నసీరొద్దీన్‌బాబా, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్,రాష్ట్ర అధిత అధికార ప్రతినిధి నూకపంగ కాశయ్య, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

నేరేడుచర్ల జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది సంబరాలు నేరేడుచర్ల పట్టణం, మండలంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కారా ్యలయాల్లో, విద్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. స్థానికంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురిగి సైదులు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవీంద్రనాయక్, మార్కెట్ కమిటిలో కార్యదర్శి సన్నీ, ట్రాన్ ్సకో కార్యాలయం ఆవరణలో ఏఈ పందిరి శ్రీనివాస్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో జావేద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు బట్టు మదు, బిఆర్ఎస్ కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, అంజలి స్కూల్‌లో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి, శ్రీవాణి ఇంగ్లీష ్ మీడియం పాఠశాలలో డైరెక్ ్టర్ కొణతం సీతారాంరెడ్డి, ప్రగతి విద్యాలయంలో ప్రిన్సిపాల్ కొప్పుల భాస్కర్‌రెడ్డి, పినాకిల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ షేక్ మదార్, స్పందన జూనియర్ కళాశాలలో ప్రిని ్సపాల్ వెంకటరెడ్డి, మండలంలోని ఆయా గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్య క్రమాలల్లో జడ్పీటిసి రాపోలు నర్సయ ్య,ఎండివో సోమసుందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం



చినవెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గసభ ్యలు ధూళిపాల ధనుంజయనాయుడు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, కొదమగుండ్ల సరిత, తాళ్లూరి సాయి, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, మండల ఆర్యవైశ ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, రాజకీయ పార్టీల నాయకులు సురేష్‌రెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య,ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం రాంరెడ్డి, కొణతం నాగిరెడ్డి, తాళ్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 2 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



పెన్‌పహాడ్, 2జూన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాలలో సంబందిత అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, సూర్యాపేట



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే, అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్‌రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్‌మీనాలతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయం నందు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేయడం జరిగింది. రాష్ట్ర అవతరణ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అర్మడ్ సిబ్బంది ఆర్.ఐ నారాయణరాజు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విడతల వారీగా శిక్షణ




**ప్రభాతవార్త, సూర్యాపేట :** కొత్త చట్టాల అవగాహన కార్యక్రమానికి హాజరైన అదనపు ప్రజా న్యాయవాది ఉపేందర్ నూతన చట్టాల గురించి వివిధ సెక్షన్‌ల గురించి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులకు ఆదివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. మారిన సెక్షన్స్, చాప్టర్లను ప్రతి ఒక్కరికి వివరిస్తూ గత సెక్షన్‌లతో పోల్చినప్పుడే అవగతం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ .. ఈ సంవ్సతరం జూలై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అంఉదకు అనుగుణంగా జూలై 1వ తేదీ నుంచి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందని అన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహణ కలిగిన ఉండాలని, ఇంఉదలో భాగంగా జిల్లా పోలీసులందరికి విడతల వారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అనదపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన చేయడం జరుగుతుందని, నూతన చట్టాల నిర్వహించే శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవీ, శ్రీధర్‌రెడ్డి, సీఐలు శ్రీను, రాము, సురేందర్‌రెడ్డి, చరమంద రాజు, రజితరెడ్డి, రామకృష్ణరెడ్డి, రఘువీర్‌రెడ్డి, స్టేషన్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వామివారికి సహస్రనామ పుష్పార్చన



హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిదిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి యున్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మి నర్సింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆదివానం బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం స్వామివారికి సహస్రనామ ఫలపుష్పార్చన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమానికి సహకరించిన మిర్యాలగూడకు చెందిన కరణం సీతారామారావు రమాదేవి దంపతులు, అన్న దాన కార్యక్రమానికి సహకరించిన నాగరాజ్ శర్మ లక్ష్మీ ్మదేవి దంపతులకు ఆలయకమిటి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి టి.వెంకట చలపతి, ఆలయ అర ్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, యరగాని పూర్ణ, యరగాని గోపాలం, యరగాని గురవయ్య, ముదుంబై లక్ష్మి, కవిత రెడ్డి, అనసూర్య, అరుణమ్మ, అమరబోయిన వెంకటేశ్వర్లు, గుమ్మెత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపింగ్ సీజ్



చింతలపాలెం జూన్ 2 ప్రభాతవార్త

ఇసుక మాఫియా ఆగడాలకు అదికారులు చెక్ పెట్టారు. మండలపరిదిలోని చింత్రియాల రెవిన్యూగ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు 80 ట్రాక్టర్లఇసుకను అక్రమంగా డంపింగ్ చేశారని గుర్తించి అట్టి ఇసుకను పట్టుకొని సీజ్ చేసి పంచాయితీ కార్యదర్శి చి ంత్రియాలకు అప్పజెప్పడం జరిగిందని తహసిల్దార్ సురేందర్‌రెడ్డి తెలిపారు. తహసిల్దార్ మాట్లడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప ్పవన్నారు.

# ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

## -శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం
## -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

**రాజాపేట ప్రభాతవార్త:**

ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీరామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో



మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందు నుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, నాల్ల శేఖర్, బల్ల దామోదర్, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, ఎక్కల దేవి సోమరాజు, నంగునూరు జగదాంబ, బిర్రు భాగ్యలక్ష్మి, పబ్బోజు రాదమ్మ, పబ్బోజు శోభారాణి, పబ్బోజు యశోద, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న పిల్లలకు దాత నాళ్ళ శేఖర్ పెన్నులను అందజేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, పీఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తక్యువద్దీన్, సబ్ స్టేషన్‌లో ఏఈ బిక్షపతి గౌడ్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ జంగిటి కృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుధీర్ రెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దుర్గేశ్వరి, చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బీజేపీ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షుడు శత్రు నాయక్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, రైతు వేదికల్లో ఏఈవోలు, అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంబరాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, పలుగుల నవీన్ కుమార్, ప్రతిభా రాజేష్, మోహన్ బాబు నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, నాయకులు పడాల చంద్రం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, అన్ని పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## రాజాపేటలో ఘనంగా పల్లకి సేవ మహోత్సవం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హనుమాన్ జన్మదిన ఉత్సవాలు జరిగిన అనంతరం శనివారం రాత్రి పల్లకి సేవ మహోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయంగా నిర్వహించారు. హాలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వంశపారంపర్య పూజారి మహంత్ రామేశ్వర్ దాస్, ప్రత్యేక పూజలు నిర్వహించగా పూలు పచ్చని తోరణాలతో అందంగా ముస్తాబు చేసిన పల్లికిలో శ్రీ స్వామివారిని ఏర్పాటు చేసి ప్రధాన వీధులలో నగర సంకీర్తన, పల్లకి సేవ నిర్వహించారు. మొదటగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించగా నామస్మరణతో, భక్తుల జయ జయ ధ్వాణాల మధ్య కార్యక్రమం ఉత్సహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముట్కూరు అశోక్ గౌడ్, సోమసాని రాజమల్లయ్య, బల్ల దామోదర్, ఇమ్మడి నరసింహులు, మార్త జగదీశ్వర్ జయశ్రీ, పబ్బోజు రాధమ్మ శోభారాణి, యశోధ, భోగలత, బుడుమ సత్యనారాయణ, పద్మ నిశాంత్, మానస, సోమసాని సురేందర్, రంగ నర్సింలు, భాగ్య, నంగునూరు రాజు, సోమయ్య, జగదాంబ రితిక, పెద్ది సంతోషన, నాల్ల శేఖర్, పద్మ, బెజిగం శ్రీనివాసులు రాజేశ్వరి, ఇమ్మడి రమ, బిర్రు శ్రీనివాసులు, బిర్రు భాగ్య, బెజిగం శ్రీనివాసులు, సరిత, సకినాల శ్రీనివాసులు, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, సోమసాని చంద్రం, శ్రీలత, మహిళా భక్తులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమసాని రాజ మల్లయ్య, హంస దంపతులు అల్పాహారం అందించగా నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



## త్యాగాల ప్రతిరూపమే తెలంగాణ ఆవిర్భావం

**ఆలేరు ప్రభాతవార్త:**

త్యాగాల ప్రతిరూపమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల ఆశల ఫలితమే తెలంగాణ ఎందరో పోరాట సూర్యల ప్రాణాల ఆర్పితమే నేటి కలలు సాధ్యమయ్యారని, మేధావులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, యువజనలు, ఏకధాటి పోరాటమే విజయానికి దాసోహం అని, తెలంగాణ పదేండ్ల పండుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, మున్సిపల్ కమీషనర్ లక్ష్మీ, కౌన్సిలర్ బేతి రాములు, మేనేజర్ శారదా, యాదగిరి, బాలు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఆలేరు ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, స్థానిక ఇందిరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫన బీర్ల ఐల



య్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతోమంది అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా ఎన్నో ఏండ్ల కలను సహకారం చేసి, తెలంగాణ రాష్ట్రంన్ని ఇచ్చిన సోనియా గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రాచరకిఇపు నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని, అసలైన ప్రస్వామిక తెలంగాణ ఏర్పాటులో ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌న రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్, నీలం పద్మ, సంతోష్, కలకుంట్ల లోకేష్, కుళ్ళ సిద్ధులు, నర్సింహులు, అంగడి ఆంజనేయులు, మల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రాములు స్మరక స్థూపం వద్ద నివాళులు

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం చల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వెంకట రమణ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుడు గందమల్ల రాములు గౌడ్ స్థూపం వద్ద మండల నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వరరెడ్డి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం ఈ తెలంగాణ, ఈ తెలంగాణను మనం అన్ని విధాలుగా అభివృద్ధికి మనవంతు సహకారం చెయాలన్నారు. ఈ కార్యక్రమాలలో బిల్ కలెక్టర్ లంకోజు వెంకటేశం, చేటుకూరి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బొంత సుధాకర్, నాయకులు సామల రమేష్, గుంటి కృష్ణ, మాజీ వార్డు మెంబర్స్ గుంటి కరుణాకర్, బిక్షపతి, గ్రామ పెద్దలు నంగునూరి వెంకటేశం, గుంటి భగవంతు, గుమ్ముల ప్రభాకర్, ఉచ్చుంతల భూపాల్, కాకరం వంశీ, అంగన్వాడీ టీచర్స్ మాటూరి మంజుల, బాలమణి తదితరులు ఉన్నారు.

## మహిళమెడలో పుస్తెలతాడు చోరీ

**గుండాల ప్రభాతవార్త:**

మండలంలోని అనంతారం గ్రామంలో నమిలె యాదమ్మ అనే మహిళ కిషన్ గూడకి పనికి వెళుతుండగా ఉదయం 8 గంటల సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ఎదురుగా వచ్చి ఆమెను మాటల్లో పెట్టి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు తెంపుకొని వెళ్ళిపోయారు. విషయం తెలుసుకున్న గుండాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఉగండాల ఎస్ఐ యాకన్న మాట్లాడుతూ.. గ్రామంఓల ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పక్క గ్రామమైన తేర్యాల క్రాస్ రోడ్ వద్ద సీసీ కెమెరాల ఫుటేజన తనిఖీ చేయగా అనుమానంగా కనపడ్డ వ్యక్తుల ఫోటోలని వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నారు.



# అమర వీరుల పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త

ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలగాణ రాష్ట్రాన్ని సాధించామని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిరా ్భవ దినోత్స వాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంతోపాటు అధినేత కెసిఆర్ ఆమరణ దీక్ష, సకల జనుల, సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందనా ్నరు. ప్రజా ఉద్యమంలో తెలంగాణ సాధించినఅనంతరం 2014 ఎని ్నకల్లో టిఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిచి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను ఉద్యమ నేత తెలంగాణ జాతిపిత కెసిఆర్ ముందుకు నడిపించారన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి తెలంగాణ అభివృద్ధికి బంగారు బాటలు వేశారన్నారు. ఈనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానపరిచేలా తెలంగాణ సంస్కృతి వారసత్వ వైభవానికి తార్కాణంగా నిలిచిన తెలంగాణ చిహ్నాన్ని మార్చాలని కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. ఇటువంటి కుట్రలను తిప్పి కొట్టే బాధ్యత తెలంగాణ పౌరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయ కులు డాక్టర్ కెఎల్ఎన్.రెడ్డి, జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జకు ్కల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార ్యదర్శి బెల్లంకొం డ అమర్‌గౌడ్, చంద్రమౌళి, వీరమల్ల సుందరయ ్య, ఎంపిటిసి చీకూరి రామారావు, ములకలపల్లి రాంబాబు, చెవుల కవిత, చింతకాయల మల్లయ్య, పారేపల్లి నర్సి ంహారావు, లక్క వెంకన్న, షేక్ రహీమా, కర్నె నాగరాజు, శ్రీనివాసాచారి, గొబ్బి రాము, చంటి, తురక నర్సి ంహారావు, కస్తాల రామకృష్ణ, గోపి, సోమపంగు రవీందర్, రాగి రాజశేఖర్, సాయి, బాలసైదా, రామాంజి, ఎస్‌కె.సయ్యద్, సిగ సత్యనారాయణ, దుండిగల హుస్సేనమ్మ, మల్లేష్, వసంత్, రాము, అశోక్‌రెడ్డి త దితరులు పాల్గొన్నారు.




## వడదెబ్బతో వృద్ధురాలి మృతి

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 2 ప్రభాతవార్త



విపరీతమైన ఎండలతో వడదెబ్బ తగిలి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలపరిది లోని గోపాలపురంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు గోపాలపురం ఆంజనేయస్వామి దేవా లయ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పందిళ్ల వెంకమ్మ (90) గ్రామంలోఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత కొంత కాలంగా స్వీపర్‌గా పని చేస్తుందని తెలిపారు. గత వారం రోజులనుంచి విపరీతమైన ఎండల వల్ల అస్వస్థతకు గురైన ఆమె చికిత్స పొందుతూ ఆ దివారం మృతి చెందిందని తెలిపారు. ఆమె మృతి పట్ల ఆలయ కమిటీ, పూజారులు, రాజకీయ పార్టీల నేతలు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేసి ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంకమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలి





– ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు

మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమాల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, అని ్న స్థాయిల్లో ఉన ్న ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ముఖ ్యంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు, గ్రామీణ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రజా సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా నిరుపేదల కుటుంబాలకు అందాలని కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తహసిల్దార్ జ్యోతి ఆవిష ్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పరమేష్, మండల వ్యవసాయ కార్యాలయంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల విద్యా కార్యాలయంలో సైదానాయక్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో వెంకటేశ్వరరెడ్డి, ప్రాథమిక ఆరోగ ్యకేంద్రంలో డాక్టర్ వేణుగోపాల్ జాతీయ పతాకాని ్న ఆవిష్కరించారు. మేళ్లచెరువు, వెంకట రామాపురం, ఎర్రగట్టు తండా, వేపల మాదారం, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండా, దుబ్బతండా, వెల్లటూరు కాలనీ, హేమ్ల తండా, క ప్పలకుంట తండ, జగ్గుతండా, కందిబండ, నల్లబండ గూడెం, గాంధీనగర్ తండా గ్రామ పంచాయితీలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ లైటింగ్, స్వాగత తోరణములు, మామిడి ఆకులతో, కొబ్బరి మట్టలతో, అరటి ఆకులతో అలంకరించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల ను అందజేశారు. ఉద్యమకారులను స్మరించుకొని తెలంగాణ రాష్ట్రం సాధించేందుకు జరిగిన కృషిని సభల్లో గుర్తు చేశారు. మండలకేం ద్రంలో, అన్ని గ్రామాల్లో తెలంగాణ పదేళ్ల పండుగ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో జడ్పీటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు, అన్ని పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో ప్రజ లు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త

స్థానిక గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ కళాశాలలో ఈ నెల 3వ తేది సోమవారం నుండి స్పాట్ అడ్మిషన్లు అవకాశం కల్పిస్తున్నామని ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ మురళి తెలిపారు. అడ్మిషన్లు పొందే విద్యార్థులంతా 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ ఒరిజనల్, జిరాక్ ్సలు, అధార్ కార్డు ఒరిజల్ జిరాక్స్‌లు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని విద్యార్థులంతా కళాశాలకు రావాలని మురళి కోరారు.

## తొలి తెలంగాణ ఉద్యమ పోరాటం కమ్యూనిస్టులదే..

– సిపిఐ రా ష్ట్ర కార ్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త



తొలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీకే దక్కుతుందని సిపిఐ రా ష్ట్ర కార ్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారంసూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సిపిఐ పట్టణ కార ్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం లో భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసి ఈ ప్రాంత ప్రజల హక్కుల కోసం పోరాడి పీడిత తాడిత ప్రజల పక్షాన నిలిచింది కమ్యూనిస్ట్ పార్టీ అన్నారు. ఎందరో త్యాగధనుల పోరాటం, ఆత్మ బలిదానాల ఫలితంగా తెలం గాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో, తెలంగాణ జెఏసిలో చురుకైన పాత్ర పోషించిందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ ్వరి, ధూళిపాల ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, జడ వెంకన్న, యల్లావుల రమేష్, జక్కుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లా వుల ఉమ, సుందరి పద్మ, పిన్నాని సంపత్‌వర్మ, పశ్య పిచ్చమ్మ, చింతల పూడి సుధాకర్, విదా ్యకర్, కరుణాకర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

– కాంగ్రెస్ నాయకుల దశాబ్ది తెలంగాణ సంబరాలు

– తెలంగాణ ఇచ్చిన కాం గ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది అధినేత్రి సోనియా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత ్సవం సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరి ్చన సోనియమ్మకు తెలంగాణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధ్యే ధ్యేయంగా పని చేస్తుందని, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో తెలంగాణలో హుజూర్‌నగర్ ప్రాంతం అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళుతుందని అన్నారు. నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వేలాది కోట్ల రూపాయలతో గ్రామీణ పట్టణ రహదారులు, రైతులకు లిఫ్ట్‌లు, పేదలకు ఇండ్లు కల్పించడం, ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేస్తునా ్నరని కొనియాడారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాముల శివారెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, బచ్చు రామారావు, షేక్ మన్సూర్ అలీ, షేక్ సైదా, వల్లపుదాసు కృష్ణ, జకు ్కల మల్లయ్య, కోలపూడి యోహాన్, ఐల వెంకన్న, ముశం సత్యనారాయణ, బంటు సైదులు, బొడ్డు గోవిందరావు, మీసాల కిరణ్ , ఇట్టిమళ్ల బెంజిమన్, బి.లక్ష్మి, షేక్ జాన్‌సైదా, జడ వెంకన ్న, ఎండి.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు

- తుంగతుర్తి మండల తెలంగాణ ఉద్యమకారులు

<u>తుంగతుర్తి, జూన్ 2 ప్రభాతవార్త:</u>

తుంగతుర్తి నియోజకవర్గం నుండి పలు మండలాల తెలంగాణ ఉద్యమ కారులంతా తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులను హైదరాబాద్‌లోని అమరుల స్థూపం వద్ద నుండి పరేడ్ గ్రౌండ్ జరుగుతున్న వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గీతం ఆవిర్భావ అవతరణ సందర్భంగా హైదరాబాద్‌కు వెళ్లుతున్నామని తుంగతుర్తి మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు ఓరుగంటి సత్యనారాయణ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించామని ప్రతీ ధర్నా రాస్తారోకోలో కూడా నలుమూలల తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకుని అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ అమరవీరుల కూడా జోహర్లు అర్పించి ఆనాడు నుండి ఈనాటి వరకు కూడా ఉద్యమాలు చేసిన సందర్భంగా ఈరోజు హైదరాబాద్‌లోని




తెలంగాణ అవతరణ దినోత్సవం 11 సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభసందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆవతరణ దినోత్సవాలకు బయలు దేరుతునమన్నారు. ఈ కార్యక్రమంలో పూసపెల్లి భిక్షం, ఎండీ జానీ, హేమ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం బిల్లుల అవినీతిపై విచారణ జరిపించాలి

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్

<u>తుంగతుర్తి, జూన్ 2 ప్రభాతవార్త:</u>



తుంగతుర్తి మండలంలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు బిల్లులు అవినీతిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ సంగం గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో వీబీకే సంబంధిత అధికారులు కుమ్మకై ఇష్టానురాజ్యంగా రైతులు ధాన్యం అమ్మితే మిల్లులకు చేర్చి ఒక్కొక రైతుకు 30బస్తాలు, 10బస్తాలు, 8బస్తాల చొప్పున కటింగ్ చేయడం దురదృష్టకరం విషయమని అన్నారు. రైతులు గ్రామంలో పంచాయతీ పెట్టగా తిరిగి ఇస్తామని ఒప్పందాలు చేసుకోవడం విచిత్రకరమైన విషయమని, రైతుల దగ్గర పంట ఖర్చులు తీసుకుని, బీహార్ కూలీలకు తక్కువగా ఇచ్చారని మా దృష్టికి వచ్చినట్లు వాపోయారు. జరుగుతున్న సంఘటన పట్ల జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలు విచారణ .జరిపి పేద రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేవారు. మండలంలోని రైతులకు న్యాయం చేయని యెడల పార్టీతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్ తునికి సాయిలు, మట్టపల్లి వెంకట్, గుండగాని దుర్గయ్య, మల్లెపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ అంటే ఇదోనేమో.....

-ప్రతి ఆదివారం గ్రామాలలో ఉచిత మెగా వైద్యశిభిరాలు

-మేడారంలో 150 మందికి ఉచిత వైద్యసేవలు,సలహాలు సూచనలు

-మండలంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న

--సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి

<u>పెద్దఅడిశర్లపల్లి,జూన్02,ప్రభాతవార్త:</u>





ఈ రోజులల్లో చిన్న పెద్ద ఉద్యోగస్తులు వారాంతపు సెలవులు వస్తే భార్య పిల్లలు, బందువు మిత్రులతో సరదాగా గడపాలని అనుకుంటారు, మానవసేవే మాధవసేవ అని న్నమ్మిన సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి, ఆయనకు గ్రామీణా ప్రాంతంలోని పేద ప్రజలంటే ప్రత్యేకమైన అభిమానం,ప్రేమ కూడా,అందుకే గత రెండు నెలల నుంచి నెల్లలో ప్రతి ఆదివారం మండలంలోని గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తున్నారు,ఆదివారం నాడు మేడారం గ్రామంలో నల్లగొండ రివర్‌నిమ్స్,సూర్య హాస్పిటల్ యం.డి పాల్వాయి వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యాశిబిరంలో గ్రామంలోని యువకులు,పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పని చేయడం జరిగింది,గ్రామంలో 150 మందికిపైగా ఉచితవైద్యం,పరిక్షలతో పాటు వారికి మందులను కూడా ఉచితంగా సరాపర చేసినారు,అనంతరం సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన నేను నా గ్రామంలోని ప్రజలకు వైద్యాసేవలు అందించడం నాకు చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు,గ్రామంలోని ప్రజలకు ఎలాంటి వైద్యాపరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్యా సేవలు,శస్త్ర చికిత్సలు,జనరల్ సర్జరీలు చేయడంతో పాటు వారికి సలహాలు.సూచనలు చేయడానికి సహకరిస్తానని ఆయన అన్నారు,( గామస్తులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు, మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో మేడారం గ్రామస్తులు,సిబ్బంది శేఖర్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మోత్కూర్ మున్సిపాలిటీ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మోత్కూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బి.రాంప్రసాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రచ్చ కల్పనా లక్ష్మీ నరసింహా రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఛైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జంగ శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వంగాల సత్యనారాయణ, గుండుగొని రామచంద్ర గౌడ్, సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బీజేపీ మండల పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, డిటి సందీప్ జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.







తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

<u>కొండమల్లేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:</u>



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం పోలీస్‌స్టేషన్ గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూఐ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గందం సురేష్, ఎంపీడీవో రాంరెడ్డి, తహసీల్దార్ అనురాధ, సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, జాగటి భాస్కర్, వినోద్, శ్రీరాములు, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చిన ఆటోయూనియన్ సభ్యులు

<u>అడ్డగూడూరు ప్రభాతవార్త:</u>



మండలంలోని జానకిపురం గ్రామ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జానకిపురం నుండి చౌల్లరామారం వరకు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను ఆదివారం మట్టితో పూడ్చారు.. రోడ్డుపై ప్రయాణం చేసేందుకు వీలుగా లేకుండా పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడ్డాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇంబ్బందులు పడుతున్నారు.. దాంతో స్పందించిన జానకీపురం ఆటో యూనియన్ సభ్యులు రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతలను జేసీబీ సాయంతో మట్టితో నింపారు. ఆటో యూనియన్ సభ్యులు చేసిన పనికి పలువురు అభినందించారు. సామాన్య ప్రజలకు ఉన్న శ్రద్ధ పరిపాలన చేసే నాయకులకు లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

<u>అడ్డగూడూరు ప్రభాతవార్త:</u>

మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో ఎంపీపీ అంజయ్య, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ నాగరాజు, పీఏసిఎస్ ముండద ఛైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ ముందు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, రైతు వేదిక ముందు ఏవో అరుణ కుమారి, గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ రూప జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దర్శనాల అంజయ్య మాట్లాడుతూ.. ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అమరుల త్యాగాలను ఎన్నటికీ మర్చిపోరని ఆయన కొనియాడారు.

## ద్యమ లక్ష్యాలను నెరవేర్చేందుకు ఉన్నత విద్యాసంస్థలు కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త*



దశాబ్దాల పాటు వివక్షకు వ్యతిరేకంగా నీళ్ళు నిధులు నియామకాల అస్తిత్వంకోసం నిరంతరం పోరాటం చేసిన అమరవీరులకు ప్రణమిల్లుతూ ఉద్యమ లక్ష్యాల సాధనకు ఉన్నత విద్యాసంస్థల కృషి మరింత పెరిగిందని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అలువాల రవి అన్నారు. ఆదివారం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాన ఆరష్ట్ర సాధనకు తల్లడిల్లిన ప్రతి గుండెకు రుణపడి ఉంటామని అన్నారు. తెలంగాణ సాధనలో ఉన్న విద్యాసంస్థలైన విశ్వవిద్యాలయాల పాత్ర మరింత క్రియాశీలకంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ పురోగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార యరకమంలో ఓఎస్డి టు వీసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రేమ్ సాగర్, డా॥మార వెంకటరమణారెడ్డి, డా॥దోమల రమేశ్, డా॥మిర్యాల రమేశ్, ఆచార్య ఆకుల రవి, డా॥హరీష్ కుమార్, డా॥లక్ష్మీ ప్రభా, డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, డా॥భిక్షమయ్య, డా॥సిహెచ్. రమేష్, డా॥నీలకంఠం శేఖర్ తదితర అధ్యాపకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు



**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహించుకున్నారు. ఉద్యమాలు త్యాగాలతో సాధించుకున్న రాష్ట్ర ఆవిర్భావానికి అసువుల బాసిన అమరవీరులను స్మరించుకుని వారికి నివాళులు అర్పించారు. ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి జోహార్లు పలికారు. తెలంగాణ సాధనకు అమరులైన వీరులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ వెంకటేశ్వర్ రావు, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిడిఓ, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, ఉంద్ర భాగ్యమ్మ, బొక్క కనకమ్మ, కల్మకొలను లక్ష్మమ్మ సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త** తమ ప్రియతమ అభిమాన నాయకుడైన మునుగోడు శాపన సభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు ఎన్నో సేవలు చేయాలని కోరుకుంటూ శనివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆదివారం రాజగోపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు ఆయన వీరాభిమానులు. మండలంలోని చెర్వుగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి తన రక్తంతో గీయించిన రాజగోపాల్ రెడ్డి చిత్రపటాన్ని , చెర్వుగట్టు స్వామి వారి ప్రసాదాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ జిల్లా నాయకులు నేతకాని కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేశ్, మల్గ శంకర్, మిట్ట వెంకట్ రెడ్డి, గాదరి వెంకట్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*త్రిపురారం,2జూన్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రధాన కార్యాలయంలో ఎంపిపి అనుముల పాండమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె జెడ్పీటిసి దనావత్ భారతితో కలిసి మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడు కునేందుకు అమరవీరుల ఆత్మ బలిదానాలతో పాటు సకల జనులు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులకు అందిస్తూ సమగ్రాభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ, ఎంపివో కోడిరెక్క రాజేంద్రకుమార్, ఎవో పార్వతి చౌహాన్, ఎపిఎం అశోక్ కుమార్, ఎపివో శ్యామల, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దనావత్ భాస్కర్‌నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఏఎంసి మాజి చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి, బి.నరేందర్, స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, నాయకులు రాంచంద్రయ్య, అనంతరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో తహసీల్దార్ గాజుల ప్రమీల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఖాదర్, ఎమ్మారై గుండె బోయిన సైదులు యాదవ్, తదితరులు ఉన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కైగూరి వీర శేఖర్ ,మండల వనరుల కేంద్రంలో ఎంఈవో బాలాజి నాయక్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ నాగిళ్ల రవీందర్‌రెడ్డి, ఎన్ఎస్‌పి కార్యాలయంలో డీఈ కేశవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆర్. శంకర్, పశువైద్యశాలలో డా. ఎస్. శశికళలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివాకం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముడిమాళ్ల బుచ్చిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి దనావత్ భారతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఏఎంసి మాజి చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి, బి.నరేందర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పిబి రవి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, అమరేందర్ రెడ్డి, జానయ్య, బాలకృష్ణ, హుస్సేన్, తదితరులు ఉన్నారు. అదేవిదంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణతల్లి, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ గార్లపాటి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పట్టెం భిక్షపతి, లింగం రాధిక, మాతంగి ప్రసాద్, గంటెపొంగు అవినాష్, ఆదాస్ శ్రీనివాస్, తాజా మాజి సర్పంచ్‌లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నూతనకల్,2జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ దశాబ్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మంబల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి జెక్కి పరమేష్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివసరావు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ జె. సైదులు, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో రాములు నాయక్, పశువైద్యశాలలో డాక్టర్ రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని అశ్రితరెడ్డి, వెలుగు కార్యాలయంలోఏపిఎం కరుణాకర్, వ్యవసాయ కార్యాలయంలో మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్‌తోపాటు అన్ని గ్రామ పంచా యతీ ఆవరణలో కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానో పాదాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, ఎంపిడివో సునీత, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, రజిత రామలింగరాజు, చురకంటి జానమ్మ, మాజి సర్పంచులు, వివిద పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడి బాటలో అందరూ భాగస్వామ్యం కావాలి

*మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త*

స్థానిక మండల విద్యా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఎంఈవో భూక్య సైదానాయక్ మాట్లాడుతూ బడి బాట కార్యక్రమాల్లో ప్రతి ఒక ్కరు భాగ స్వామ్యం కావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 7గం. నుంచి 11గం. వరకు అన్ని గ్రామాల్లో బడి బాట కార్యక్రమాలు శ్రద్ధగా జరపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కలి ్పస్తున్న సౌకర్యాలు, రాయితీలు, ఉచిత భోజనం, ఉచితల పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, హాస్పటల్ సౌకర్యాలు అన్ని సౌకర్యాలను గ్రామాల్లో విద్యార్థులకు తల్లిదం డ్రులకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలన్నారు. సర్కార్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే విధంగా తల్లి దండ్రులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి గ్రామంలో అన్ని వీధుల్లో బడి బాట ర్యాలీలు నిర్వహించాలని, గ్రామస్థుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని స్థానిక అంగన్‌వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పి ంచాలని, గత సంవత్సరంలో విద్యార్థులు చాలా తక్కువగా ఉన్న పాఠశాలల్లో సంఖ్య పెంచేందుకు గ్రామస్థుల సహకారం తీసుకోవాలని, బాల కార్మికులను గుర్తించి వారిని చదువుకునేలా చేయాలని, బడి బాట కార్య క్రమాల్లో పాఠశాల కమిటీల, ప్రజా ప్రతినిధుల స్థానిక పెద్దల సహకారం తీసుకొని భారీ సంఖ్యలో విద్యార్థులను చేరి ్పంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిండుగా విద్యార్థుల సంఖ్య ఉండాలని ఎంఈవో కోరారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల కమిటీలు, ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ సిబ ్బంది పాల్గొన్నారు.

## నకిరేకంటి వెంకన్న ఆశయ సాధనకోసం కృషి చేయాలి

...మల్లు లక్ష్మి

*పెన్‌పహాడ్,2జూన్,ప్రభాతవార్త:*

కామ్రేడ్ ్దనకిరేకంటి వెంకన్న ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, హత్యలతో ప్రజా ఉధ్యమాలను ఆపలేరని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం నాగులపాటి అన్నారం గ్రామంలో ్దనకిరేకంటి వెంకన్న 5వ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపాన్ని ఆమె ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దనియాకుల శ్రీకాంత్ వర్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మి మాట్లాడుతూ వెంకన్న ఎర్ర చెండా పట్ల ప్రేమతో అనేక పోరాటాల్లో పాల్గొన్నారని, పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. సభలు, సమావేశాలలో అంకిత భావంతో పని చేశారన్నారు. అలాంటి వ్యక్తిని హత్య చేయడం దుర్మార్గపు చర్య అని, ఒక కార్యకర్తను హత్యచేస్తే వందలాది మంది కార్యకర్తలు పుట్టుకొస్తారన్నారు. ఎర్రజెండాను అంతం చేయడం ఎవరితరం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, దనియాకుల శ్రీను, వీరబోయిన రవి, రాములు, వెంకన్న తల్లిదండ్రులు భిక్షం, లక్ష్మమ్మ, గ్రామ కార్యదర్శిఐతబోయిన సత్యం, వెంకన్న, తారమ్మ, నరసయ్య, మట్టయ్య, లింగయ్య, సతీష్, రవి, నాగరాజు, పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణను సాధించుకుని దశాబ్ది కాలం పూర్తవ్వడంతో గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో పండుగ వాతావరణంలో వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం జాతికి అంకితం చేసిన తెలంగాణ గేయాన్ని ఆలపించారు. సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. సుదీర్ఘకాలం పోరాట ఫలితంగా తెలంగాణను సాధించుకున్నందున అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలపాలన్నారు. నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ దాసరి హరి చందన ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. రాష్ట్ర సాధనకు జరిపిన ఉద్యమంలో భాగస్వాములైన వారంతా హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ అభివృద్ధికి, దేశ సేవకు పాటుపడాలన్నారు. భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన ప్రజలకు ఆదేశం ఇచ్చారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన వారందరికి రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్రానికి ముందు నుంచే తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ అన్నారు. తెలంగాణ కవి దాశరధి కీర్తించినట్లు నా తెలంగాణ కోటి రతనాల వీణ. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి పరంగా దూసుకెళ్తుందన్నారు. అంతా కలిసి అభివృద్ధికి పునరంకితమవ్వాలన్నారు. దశాబ్ధ కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, విజయాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు అందరి భాగస్వామ్యం అవసరం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. పట్టణంలోని 31వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో కౌన్సిలర్ కొండపల్లి నిఖిల్ దిలీప్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీల శ్రేణులు జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. పండుగ వాతావరణంలో వేడుకలను జరపుకుని తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఆర్డీవో కార్యాలయాల్లో ఆర్డీవోలు, తహసిల్దార్ కార్యాలయాల్లో తహసిల్దార్‌లు జాతీయ జెండాలను సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా జిల్లా కేంద్రాల కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహించిన దశాబ్ది వేడుకల్లో ఎస్పీలు రాహూల్‌హెగ్డే, చందనా దీప్తి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్‌చంద్ర, అదనపు కలెక్టర్‌లు గంగాధర్, బెనిషాలోమ్, పూర్ణచంద్ర, శ్రీనివాస్, ప్రియాంక, లతా అదనపు ఎస్పీ రాములు నాయక్, ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.





















## జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



### అమరుల త్యాగాలు మరువలేనివి : కలెక్టర్ వెంకట్రావు

ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివాసీ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ఆవరణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహోద్య మంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ స్థూపం వద్ద ఘనంగా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్‌లు నివాళులర్పించారు. తెలంగాణ జాతీయ పతాకా విష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలిపారు. ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకుని 11 వసంతంలోకి అడుగు పెడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళా సంక్షేమానికి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పరుచుటకు పెద్ద పీట వేశామని అన్నారు. మహిలా సంగాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 86,498 మంది విద్యార్ధులకు ఏకరూప దుస్తులు అందిస్తున్నామని, అదేవిధంఆ పాఠశాలలు పునఃప్రారంభం ముందే నోట్‌బుక్స్, టెస్ట్‌బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు దేశానికే ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికై కృషి చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి జడ్పీహెచ్ఎస్ సిరిపురం, బాలభవన్, శ్రీచైతన్య స్కూల్ పాఠశాలల విద్యార్ధులు చేసిన గీతాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించి అభినందించారు కార్యక్రమంలో విద్యార్ధులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహూల్‌హెగ్డే, ట్రైనీ ఏఎస్పీ రాజీవ్‌మీనా, అదనపు కలెక్టర్‌లు సీ. హెచ్. ప్రియాంక, బీ.ఎస్.లత, సీఈవో అప్పారావు, డీఆర్డీవో మధుసూదన్‌రాజు, డీఎఫ్ఓజే సతీష్‌కుమార్, ఆర్డీవో వేణుమాదవ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఇంట్లో 5లక్షల చోరీ

### భూమి కొన్న డబ్బులు తెచ్చిపెడితే అపహరణతో లబోదిబో

**తుంగతుర్తి, జూన్ 2 ప్రభాతవార్త:** తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై ఓ ఇంట్లో 5లక్షల చోరీ జరిగిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధ్యులు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం భూమి కొనుగోలు డబ్బులు ఇద్దామని ఆరు లక్షల రూపాయలు తీసుకుని వచ్చి ఇంట్లో బీరువాలో పెట్టి తాళం వేసి ఉండగా పనుల నిమిత్తం హోటల్లో పనులు చేస్తూ ఉదయం 8గంటల ప్రాంతంలో మా కుమారుడు ఇంటిలోకి వెళ్లి చూడగానే తాళాలు పగలగొట్టి బీరువా తీసి రూ.5లక్షలు అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను నాయక్, పోలీస్ సిబ్బందితో వచ్చి విచారణ జరిపి పరిశీలించి, దొంగతనాన్ని తర్వలోనే చేదిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఆవిర్భావ దినోత్సవం రోజు టెట్ పరీక్షలు ..

**నేరేడుచర్ల జూన్ 2 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అయిన నేడు టెట్ పరీక్ష నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని నేరేడుచర్ల మండల బిజెపి అధ్యక్షులు పా ం్ద న బ ో ం ఐ న వి జ య్ ం క్ ం వ ా ం్ విమర్శించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు సెలవు ప్రకటించకుండా టెట్ పరీక్ష నిర్వహించడం నిరుద్యోగులపై ప్రభుత్వ వైఖరి తెలియజేస్తుందన్నారు.